మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 21.04.2026 | సంపుటి : 01 | సంచిక : 105 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 21.04.2026 | Volume : 01 | Issue : 105 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006


# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

## - వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

- వచ్చే ఎన్నికల్లో రా...తేల్చుకుందాం
- కాళేశ్వరంలో లక్షకోట్లు మింగారు
- రైతు సంక్షేమం కాంగ్రెస్ విధానం
- రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల
- 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం
- 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం
- మహేశ్ గౌడ్, నా జోడీతో మళ్లీ అధికారం దక్కించుకుంటాం
- నస్తూర్‌పల్లిలో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 20** తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తానని భ్రమపడుతున్నారని, కానీ తెలంగాణలో ఆ కుటుంబం శకం శాశ్వతంగా ముగిసిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఎలాగైతే తిరస్కరించారో, 2029 ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 మిగతా2లో...

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

- తెలంగాణ పునర్నిర్మాణానికి మరో యజ్ఞం
- రెండేండ్లలో అన్ని రంగాల్లో అధ్వానం
- బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి
- పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం
- జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ నుంచే యుద్ధం : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**జగిత్యాల,ఏప్రిల్ 20 :** గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సి పాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నిం చారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయ కులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగు న్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరు న్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైద రాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామా బాద్‌కు నిడ్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు.

మిగతా2లో...



## 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ



**ఇరాన్,ఏప్రిల్ 20 :**హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు ఇటీవల కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలకు మన నౌకాదళం అడ్వయిజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మిగతా2లో...

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

- కొడుకు అయినందుకు గర్విస్తున్నా...
- ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి
- టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**అమరావతి,ఏప్రిల్ 20 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

- కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది?
- కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి సూటిప్రశ్న
- సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం
- ఆ భయంతోనే ఢిల్లీకి హరీశ్‌రావు పరుగు
- బ్యారేజీల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం
- ప్రాణహిత-చేవేళ్ల పూర్తిచేస్తాం
- మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సీఎం..అధికారులతో సమీక్ష



**కాళేశ్వరం,ఏప్రిల్ 20 :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి పంపినా, కేంద్రప్రభుత్వం స్పందించడంలేదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం తక్షణం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే కాళేశ్వరం నుంచే ఆందోళన ప్రారంభి స్తామని హెచ్చరిం చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిగడ్డ బ్యారేజిని ఆయన సందర్శించారు. అంతకుముందు కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిం చారు. రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేడిగడ్డ బ్యారేజిను సందర్శించిన నేపథ్యంలో నేషనల్ డ్యాం సేఫ్టి ఏజెన్సీ, తదితర కేంద్ర ఏజెన్సీ ప్రతిని ధుల సమక్షంలో ప్రాజెక్టులో మిగతా2లో...



# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

- అధ్యక్షుడు లీజె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 20 :**భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మిగతా2లో...




## కావాలనే రేవంత్ సభకు పోటీ

- జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు




# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

## - బస్సు బోల్తాపడి 15మంది మృతి



**శ్రీనగర్,ఏప్రిల్ 20 :** జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్– ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయా ణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను

మిగతా2లో...

## సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ

తెలంగాణ అభివృద్ధి, పెటటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావన 2లో

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన లోపాలను సాంకేతికంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా అంబటిపల్లిలోని ఎల్అండ్టీ గెస్ట్ హౌజ్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాళేశ్వరం అవినీతిపై ప్రధాన నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్షా బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని అనేక మార్లు మాట్లాడారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతూ విచారణ బాధ్యతల్ని సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్రావులను జైల్లో పెడతామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 624 పేజీల నివేదికను శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి, సీబీఐ విచారణకు లేఖ రాసిందని తెలిపారు. ఆ లేఖ రాసి 9 నెలలు గడిచినా, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కాళేశ్వరం అవినీతిపై జడ్జిమెంట్ రిజర్వు చేసి, ఈ నెల 22వ తేదీన తీర్పు ఇవ్వనుందనీ, దానితో హడావిడిగా హరీశ్రావు, వినోద్కుమార్ ఢిల్లీకి పరిగెత్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీబీఐ విచారణ చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామని కేంద్రానికి లేఖ పంపిన నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోననే భయంతోనే హరీశ్రావు ఢిల్లీకి వెళ్లారని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలతో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా, సీబీఐ విచారణపై స్పందించట్లేదన్నారు. గోదావరి జలాలను తెలంగాణ జిల్లాలకు తీసుకొచ్చి సస్యశామలం చేసేందుకు 1975లో ఆనాటి సీఎం జలగం వెంగళరావు, నాటి మహారాష్ట్ర సీఎం ఎస్బీ చౌహాన్లతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాణహిత చెవేళ్ల ప్రాజెక్టును రూ.35,800 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారని గుర్తుచేశారు. రూ.11,750 కోట్లు ఖర్చు చేశాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ, ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఊరు, పేరు మార్చి అంచనా వ్యయాలను పెంచి తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరం వద్దకు తీసుకొచ్చారని చెప్పారు. ఈ క్రమంలో అతి తెలివి తేటలకు పోయి బీఆర్ఎస్ నేతలు సమీపంలోనే బహిరంగసభ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. జీవన్రెడ్డి చేరిండు... జీవన్టోన్ దొరికిందనీ, కండలు పెరుగుతా యని భావించిన బీఆర్ఎస్ నేతలు ఆకస్మికంగా ఢిల్లీకి ఎందుకు పరుగులు పెట్టారని ప్రశ్నిం చారు. బీజేపీ నేతల కాళ్లు మొక్కి విచారణ నుంచి తప్పించుకోవడానికే హరీశ్రావు ఢిల్లీకి పోయారని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బీఆర్ఎస్ ఆపిన ప్రాజెక్టును పూర్తిచేసి ప్రాణహిత నుంచి చేవేళ్లకు గోదావరి జలాలను తీసుకొస్తామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును హరీశ్రావు నిక్కరు తొడుక్కోక ముందే కాంగ్రెస్ ప్రారంభిం చిందన్నారు. సమావేశంలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, ఐటీ పరిశ్రమశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు. **కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణం..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానాన్ని అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. సోమవారం క్షేత్ర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి, రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరాభివృద్ధి పనులకు, అలాగే రూ.3.70 కోట్లతో నిర్మించనున్న నూతన బస్టాండ్ భవనానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం. రాష్ట్రంలో 3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికైనా వచ్చిందా? అన్నారు. గతంలో వైఎస్ఆర్-డి.శ్రీనివాస్ జోడీ కాంగ్రెస్ను వరుసగా ఎలా గెలిపించిందో, ఇప్పుడు తాను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి రెండోసారి కాంగ్రెస్ను విజయతీరాలకు చేరుస్తామని ఆయన శపథం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం అని, వారిచ్చిన తీర్పును గౌరవించకుండా కేసీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడటం ఆయన భ్రమలకు నిదర్శనమని రేవంత్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలు 'చిల్లర మాటలు' అంటూ కొట్టిపారేసిన సీఎం, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ఇకపై తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ హవా మాత్రమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. విపక్షాల విమర్శలకు తాము చేసే అభివృద్ధే సమాధానం చెబుతుందని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా రెండో విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విడుదల చేశారు. 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం.. కాంగ్రెస్ నినాదమే కాదు, విధానమని ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధర తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నొక్కిచెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్కు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొడతామని హెచ్చరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు ముంచారని ఆగ్రహించారు. కేసీఆర్కు ఉరి వేసినా తప్పులేదని హెచ్చరించారు. వరుస ఎన్నికల విజయంతో ఆయనకు ఘోరీ కట్టామని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజాపాలనో.. పాపాల భైరవుడో తేల్చుకుందామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఘోరీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల సాక్షిగా ఇదే తన సవాల్ అని పేర్కొన్నారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో మాజీ మంత్రి జీవన్రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ 20 వేల ఇళ్లు కూడా ఎందుకు కట్టలేదని నిలదీశారు. 4.5 లక్షల ఇళ్లు ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? అని ప్రశ్నించారు. జీవన్రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. ప్రజాపాలన పోవాలి.. పాపాల భైరవుడు రావాలని జీవన్రెడ్డి అంటున్నారని సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు గడీల పాలన పోవాలనే కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారని ప్రస్తావించారు. జీవన్రెడ్డి మాజీ సీఎం ఎన్టీఆర్కు వెన్నుపోటు పొడిచి నాదెండ్లతో జతకట్టారని విమర్శించారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్రెడ్డిని పల్లకీపై మోశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం గడీలకు ఊడిగం చేయాలా? అని ప్రశ్నించారు. గతంలో ఆడబిడ్డలు బతుకమ్మ చీరలు కట్టి పండుగ చేసుకున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఎప్పుడైనా ఆలోచించారా..? అని సీఎం రేవంత్రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయం కూల్చి కొత్తగా కట్టుకున్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వచ్చిందా? పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని భావించారు. పేదలు కట్టుకోవడానికి పనికిరాని బతుకమ్మ చీరలు పంచారు. వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తానని ప్రకటించి.. పదేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేసీఆర్.. నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం' అని రేవంత్రెడ్డి అన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

## ● ప్రజల ఆశలపై మట్టి కొట్టారు ● అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు ● హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల

**ఖమ్మం,ఏప్రిల్ 20 :** గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చుని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్గా తన పోర్ట్ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు.

# సిఎం రేవంత్తో నార్వే బృందం భేటీ



**హైదరాబాద్,ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలపింది. తెలంగాణ అభివృద్ధి, పెటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మిన రల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ

(మొదటి పేజీ తరువాయి)

లారక్ ఐలాండ్కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మూజ్లో ప్రయాణించాలని నేవీ పేర్కొన్నది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని తెలిపింది. లారక్ ద్వీపం హర్మూజ్కు సమీపంలో ఉంటుందని చెప్పింది.యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

(మొదటి పేజీ తరువాయి)

పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు. ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్డ్తే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు.మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదనిమండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టింద్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

# జమ్ముకాశ్మీర్లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

# కావాలనే రేవంత్ సభకు పోటీ

**హైదరాబాద్,ఏప్రిల్ 20 :** సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు.

# సామాజిక సమానత్వానికి బసవేశ్వరుడి బోధనలు, మార్గదర్శకం

● భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్







భద్రాద్రి జిల్లా బ్యూరోమన ప్రజావాణి (ఏప్రిల్ 20): ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం రోజు బసవేశ్వరుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని అన్నారు . సమాజంలో వర్ణ వివక్ష నిర్మూలనకు, దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి విశిష్టమని తెలిపారు. సమానత్వం, న్యాయం, శ్రమకు గౌరవం వంటి విలువలను బసవేశ్వరులు బోధించినట్లు చెప్పారు. బసవేశ్వరుడు చిన్న వయస్సులోనే శైవ సాంప్రదాయాలపై అవగాహన సాధించి కర్మకాండాలపై అనుమానాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఉపనయనం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయాన్ని వ్యతిరేకించి కూడల సంగమానికి చేరి సంగమేశ్వరుని భక్తితో ఆరాధించినట్లు పేర్కొన్నారు. ఆయన స్థాపించిన "అనుభవ మండపం" అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యలను వ్యక్తపరచుకునే వేదికగా నిలిచిందన్నారు. మనుషులందరూ ఒక్కటే", "దేహమే దేవాలయం", "స్త్రీ-పురుష భేదం లేదు", "శ్రమకు మించిన సౌందర్యం లేదు" అనే బసవేశ్వరుల సందేశాలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. యువత ఈ విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారివిజయలక్ష్మి, ఎ.డి. మైన్స్ జి. దినేష్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. ఉపేందర్, యువజన శాఖ పరందామ రెడ్డి, గుమలాపురం సత్యనారాయణ, ముదురుకోళ్ళ కిషోర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభం

● భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్







భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 20): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ రికార్డ్ రూమ్'ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం రోజు ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయమునకు చెందిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, రికార్డుల ప్రక్షాళన చేయడం, అలాగే డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి, వినియోగించుకునేలా ఆధునిక సదుపాయాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం, డిజిటల్ విధానాల ద్వారా పారదర్శకతను పెంపొందించడం అని కలెక్టర్ తెలిపారు. రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు, భవిష్యత్‌లో ఈ-ఆఫీస్ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సూపరిండెంట్లు, ఎలక్షన్ సూపరిండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి

● భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్









భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 20): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం రోజు టేకులపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరం గా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించలేకపోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం టేకులపల్లి మండలం నంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని , పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేసి, నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూరగాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- ముస్తాబాద్‌లో వేణుగోపాల్ స్వామి ఆలయ పునర్నిర్మాణం.
- ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయ భవనం ప్రారంభం
- ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ విప్, కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్.







రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :ముస్తాబాద్ మండల కేంద్రంలోని పురాతన వేణుగోపాల్ స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంతో పాటు నామాపూర్ గ్రామంలో నిర్మించిన ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయ భవనాన్ని సోమవారం ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులతో రూ.31 లక్షల వ్యయంతో నిర్మించిన ఉప కార్య నిర్వహక ఇంజనీర్, ఇరిగేషన్ సబ్ డివిజన్ నంబర్-4 కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. సాగు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నీటి పారుదల ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం శాఖకు అవసరమైన భవనాలను నిర్మిస్తోందన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే పారిశుధ్య కార్యక్రమాలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, ప్రజలకు ప్రత్యేక వైద్య శిబిరాలు, ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా సుండి పెంట బస్టాండ్ లో రోడ్ల అభివృద్ధిలో భాగంగా తొలగించిన కీర్తిశేషులు జనార్దన్ రావు విగ్రహానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని కలెక్టర్ గారికి మండల గ్రీవెన్స్ సెల్ ద్వారా విజ్ఞప్తి



నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 20 ( ప్రజావాణి ) శ్రీశైలం ప్రాజెక్టు ప్రముఖ భారత కమ్యూనిస్టు పార్టీ కార్మిక నాయకుడు కీర్తిశేషులు టీ జనార్దన్ రావు గారు తేదీ 5-3-2003న మరణించినం దున ఈ ఊరికి వారు చేసిన సేవలో భాగంగా కార్పొరేషన్ కార్మికులను ఇరిగేషన్ డిపార్ట్మెంటులో విలీనం చేయడంలో మరియు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి పటేల్ కంపెనీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయుట అంతేకాకుండా ప్రజల మౌలిక వసతులలో భాగంగా సున్నిపెంట కాలనీలో పైపులైను వేసి మంచినీటి సరఫరా చేయించడం మరియు వైద్యరంగంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా కాలిపోయిన వైరింగ్ ని సొంత ఖర్చులతో పునర్నిమించి అందుబాటులోకి తేవడంలో మరియు నీలంపాటి లక్ష్మి ఆలయం నుండి సుండి పెంట రింగు పార్క్ వరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనం మనం కార్యక్రమంలో రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటించి నీళ్లు పోసి సజావుగా పెంచడం జరిగింది వీరి సేవల గాను నాటి ప్రజా కార్మిక పక్షపాతి ప్రజా బాంధవుడు జనార్దన్ రావు గారి విగ్రహము సుండిపెంటలో బస్టాండ్లో ఏర్పాటు చేయడం జరిగింది. నేడు సుండి పెంట గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామ అభివృద్ధిని కాంక్షించే వాళ్ళం కాబట్టి మేము బస్టాండ్ లో ఉన్న మా నాయకుని విగ్రహాన్ని తొలగించడం జరిగింది ఆ సందర్భంగా సంబంధించిన అధికారులు ప్రత్యామ్నాయ స్థలం కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో విగ్రహాన్ని తొలగించి రింగు పార్కు నందు నిల్వ చేయడం జరిగింది. కావున అధికారుల హామీ మేరకు రింగు పార్కులోని కొంత స్థలం కేటాయించాల ని మండల తాసిల్దారి ద్వారా కలెక్టర్ గారికి ప్రజా పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పించడం అయినది ఈ కార్యక్రమంలో కె నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శి ఏఐటీయూసీ నాయకులు అన్వర్ భాష ఓబులయ్య బాల నరసింహ వెంకట్ టీ మల్లికార్జున కమ్యూనిస్టు పార్టీ నాయకుడు పులి రాజుగారు పాల్గొన్నారు

# శ్రీ మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి లో పాల్గొన్న మంత్రి

● కుల వర్ణ లింగ బేధాలు లేని సమాజ నిర్మాణాన్ని కృషిచేసిన సమతా మూర్తి





మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 20 సంగారెడ్డి జిల్లా జోగిపేట్:విశ్వగురు, మహాత్మ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో జోగిపేట చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడు, కవి, రాజనీతిజ్ఞుడుగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. వారి బోధనలు, ఆశయాలు ఆచరణీయమన్నారు. "పనే ప్రత్యక్ష దైవం" పనిచేసే ప్రదేశం అని వారు బోధించారన్నారు. ప్రతి వ్యక్తి తన కష్టార్జితం తో జీవించాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని వారు చాటి చెప్పారని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, లింగాయత్ సమాజ సంఘ నాయకులు కాంగ్రెస్ నాయకులు జోగిపేట ముఖ్య నాయకులు, సామాజికవేత్తలు, పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ఎరువుల సరఫరా అంతరాయం లేదు





ప్రజావాణి// రామగుండం :రాబోయే ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణలో యూరియా సరఫరా ఎలాంటి ఆలస్యం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు. రామగుండంలోని RFCL ప్లాంట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ఉత్పత్తి, సరఫరాపై సమీక్ష నిర్వహించారు. రైతులకు సమయానికి ఎరువులు అందడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం అధికారులు ప్లాంట్‌ను సందర్శించి ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.

# పొద్దుతిరుగుడు పంట కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

● సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



బెజ్జంకి, ఏప్రిల్ 20(ప్రజావాణి): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సీపీఎం పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, పొద్దుతిరుగుడు పంట కొనుగోళ్లు అకస్మాత్తుగా నిలిపివేయడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సిద్ధిపేట జిల్లాకు కేటాయించిన కోటా పూర్తయిందని చెబుతూ కొనుగోళ్లు ఆపివేయడం అన్యాయమని విమర్శించారు. బెజ్జంకి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వందల ఎకరాల్లో పొద్దుతిరుగుడు సాగు చేశారని, ప్రస్తుతం కొంత పంట మాత్రమే మార్కెట్‌కు రాగా, ఇంకా పెద్ద ఎత్తున కోత దశలో ఉందని ఆయన చెప్పారు. దాదాపు 8 వేల క్వింటాళ్ల పంట ఇంకా కొనుగోలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే తమ వాటా పూర్తయిందని చెప్పి కేంద్ర ప్రభుత్వం బాధ్యత తప్పించుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. జిల్లా అధికారులు వెంటనే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, రైతుల పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులకు ఫోన్ ద్వారా రైతుల సమస్యలను వివరించగా, వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శివ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ




**బెజ్జంకి,ఏప్రిల్ 20(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శివ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మంది సభ్యులకు వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బెజ్జంకి గ్రామ సర్పంచ్ పొలం శ్రీధర్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు, స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## తెలంగాణ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని ఘనంగా సన్మానించారు





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 20 సంగారెడ్డి జోగిపేట్:**రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు మంజూరు చేసినందుకు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని జోగిపేట కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులను మంజూరు చేయడాన్ని వారు స్వాగతించారు. డిజిటల్ హెల్త్ కార్డుల పంపిణీ పై సంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జోగిపేట అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్, నవీన్ కుమార్, వీరేశం, సదాశివ గౌడ్, నరసింహులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలోని ఎస్సీ హాస్టల్ నీ సందర్శించిన

- బెజ్జంకి తహసీల్దార్ శ్రీకాంత్



**బెజ్జంకి, ఏప్రిల్ 20(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఎస్సీ హాస్టల్‌ను, సిద్దిపేట కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ కళ్యాణపు శ్రీకాంత్ గవర్నమెంట్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ బాయ్స్ హాస్టల్ లోని ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించి, అవసరమైన మెరుగుదలలు చేయాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రివర్యులు





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 20 సంగారెడ్డి జోగిపేట్:**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ - జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డులోని బస్వాపురం మల్లమ్మ- మల్లయ్య, విజయలక్ష్మి- జగదీశ్వర్ ల యొక్క ఇందిరమ్మ ఇంటికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి కృషి వల్ల ఆందోల్ - జోగిపేటలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా నిర్మాణం పూర్తి అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్ రేఖ ప్రవీణ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి, ఏప్రిల్20(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి పునప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు నియోజక వర్గం ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ హాజరైన శుభ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి -రాజు గ్రామపంచాయతీ పాలక వర్గం గ్రామస్తులు ఘనంగా ఆహ్వానించి, పూర్ణ కుంభంతో ఘన స్వాగతంపలికారు .అనంతరం పోచమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనీ విజయవంతం చేశారు.

## శ్రీ మహాత్మా బసవేశ్వరా విగ్రహా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**ప్రజావాణి ఏప్రిల్ :20కామారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేట్ మండల్ పెద్దాయిపల్లి గ్రామంలో మహాత్మా బసవేశ్వరా విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి వచ్చి విగ్రహ ఆవిష్కరణ చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్,నరేష్,ఉప సర్పంచ్,సౌందర్య,వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, మహేశ్వర్, బసవన్న, రాజు, శ్రీనివాస్. ఉన్నారు.



# కూనవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా సీఎం చంద్రబాబు 76వ పుట్టినరోజు వేడుకలు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 20:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం. మండలం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారి 76వ పుట్టినరోజు వేడుకలు కూనవరం మండల కేంద్రంలో సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి మరియు విజయభాస్కర్ గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ సంబరాలను నిర్వహించాయి. ప్రత్యేక పూజలు మరియు వేడుకలు ఈ పుట్టినరోజు వేడుకల సందర్భంగా నాయకులు ముందుగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పేరున గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రాన్ని సుభిక్షంగా, సంక్షేమ పథంలో ముందుకు నడిపించాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం కూనవరం పార్టీ ఆఫీస్ లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి ఆనందోత్సాహాల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ప్రజా సంక్షేమ సారథిపై ప్రశంసలు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నారా చంద్రబాబునాయుడు గారు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆంధ్ర రాష్ట్రానికి దిశానిర్దేశం చేసే గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. వక్తల మాటల్లో ముఖ్యాంశాలు: అభివృద్ధి ప్రదాత: ప్రపంచ స్థాయి కంపెనీలను ఏపీకి రప్పించిన ఘనత ఆయనదని, ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగానికి పునాదులు



వేసి హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టిన 'డెవలప్‌మెంట్ బ్రాండ్ అంబాసిడర్' అని కొనియాడారు.
ప్రజా సంక్షేమ సారధి:లిలి సంక్షోభాల సమయంలోనూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. స్ఫూర్తిదాయక నాయకుడు: సమసమాజ స్థాపన కోసం, వెనుకడుగు వేయని పోరాట పటిమతో ముందుకు సాగుతున్న చంద్రన్న, కోట్లాది మంది కార్యకర్తలకు, ప్రజలకు నిత్య స్ఫూర్తి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షుడు శ్రీయడవల్లి భాస్కర్ రావు ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు గడెసుల ప్రేమ్చంద్ మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి ఆర్గనైజింగ్ సెక్రెటరీ మడకం చిన్ని కోశాధికారి సోమక సత్యనారాయణ శ్రీమంతుల సతీష్, నాయకులు బండారు శివయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు దన్నూరి శ్రీనివాసరావు మాజీ





ఉప సర్పంచ్ బుచ్చిరాజు కారం రత్తయ్య భూతి ఇంచార్జి ఎడ్ వెంకటేశ్వర్లు యూనిటీ ఇన్చార్జి దాసర నాగేశ్వరావు యూనిటీ ఇన్చార్జి చెలికాని వెంకటలక్ష్మి సీతారామయ్ మాజీ ఎంపీటీసీ కూర సింగయ్య ఎస్టీ సెల్ అధ్యక్షులు సర్వేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు భాస్కరరావు చలికాని బాలు హెచ్ రాము గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవికిషోర్ గ్యాస్ శీను సూరిబాబు ఎడ్ల వెంకటేశ్వర్లు పూట్టి ముత్యం మరియు పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ

- పేదల గుండెల్లో నిలిచిన సేవామూర్తి మంత్రి శ్రీధర్ బాబు.
- మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 20:**కల్వచర్ల గ్రామంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జరుగడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మంత్రి శ్రీధర్ బాబు పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఈ పథకం ద్వారా నిజమైన ఆశ వెలిగిందన్నారు. లబ్ధిదారులు



తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, మాకు ఇల్లు అనేది ఒక కల మాత్రమేనా అన్న సందేహంలో ఉన్న మాకు మంత్రి సహకారంతో ఆ కల నిజమైంది. మా కుటుంబానికి ఇది ఒక కొత్త జీవితానికి



ప్రారంభం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కేజిబివి బాలికల పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్...

- పాఠశాలలో నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20**పాఠశాలలో పారిశుద్ధ్యం , నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో సోమవారం రోజు భువనగిరి కేంద్రంలో కేజీబీవి బాలికల పాఠశాలను సందర్శించారు. మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు ,వసతి గృహాల వంట గదులు , పరిసరాలు , పరిశుభ్రత , పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యత ను పరిశీలించారు. పాఠశాలలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా , రుచికరంగా ఉండేలా చూడాలన్నారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల



నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , సరుకులు నాణ్యతతో ఉండాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించా లని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన



వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు , ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాల మూసివేత

**రాయికల్; ఏప్రిల్ 20(ప్రజావాణి) :**రాయికల్ పట్టణంలో "కేంబ్రిడ్జ్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాలపై మండల విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకొని ఆ పాఠశాలను సోమవారం మూసివేశారు. గుర్తింపు లేకుండా చిన్నారులకు విద్యాబోధన నిర్వహిస్తున్నట్లు తెలిసి ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే గత విద్యాసంవత్సరం వరకు రాయికల్‌లో నిర్వహించబడిన కేంబ్రిడ్జ్ స్కూల్ ప్రస్తుత విద్యాసంవత్సరానికి రామాజీపేట గ్రామంలో అధికారిక గుర్తింపుతో కొనసాగుతోంది. అయితే అదే పాఠశాల పాత భవనాన్ని ఉపయోగించి రాయకల్ పట్టణంలో మళ్లీ "కేంబ్రిడ్జ్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాలగా కొంతమంది నిర్వాహకులు అనధికారంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ దృష్టికి వచ్చింది. ఈ పాఠశాలలో సుమారు 25 మంది నర్సరీ,ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల విద్యార్థులతో బోధన



జరుగుతున్నట్లు పరిశీలనలో తేలింది. సరైన అనుమతులు,గుర్తింపు లేకుండా పాఠశాల నడపడం విద్యా నియమావళికి విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో అధికారులు పాఠశాలను తనిఖీ చేసి, తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. అనంతరం ఆ పాఠశాల కార్యకలాపాలను నిలిపివేయించి,చిన్నారుల భద్రత, విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ గుర్తింపు లేని పాఠశాలలు నిర్వహించడం చట్టవిరుద్ధమని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేర్పించి,వారి భవిష్యత్తును సురక్షితం చేయాలని సూచించారు. విద్యా ప్రమాణాలను కాపాడటంతో పాటు, చిన్నారుల విద్యలో ఎలాంటి లోపాలు రాకుండా ఉండేందుకు విద్యాశాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

# నూతన మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రారంభోత్సవం...

- కవరింగ్ షెడ్డులను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20:**వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యాలయం , కవరింగ్ షెడ్డులను భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధితో రైతులు తమ పంటలను సులభంగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పిఎసిఎస్ , యఫ్పిఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని అమ్ముకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు మద్దతు ధర సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం , వ్యవసాయ శాఖ అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు , రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్‌పురం , మాందా పురం , నాతాళ్ళగూడెం , అక్కంపల్లి , లింగరాజుపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. గత సంవత్సరంలో సుమారు 3 లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే కుంభం , ఈ సంవత్సరం సుమారు 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలిపారు. రైతులకు మరింత ప్రోత్సాహం



అందించేందుకు వడ్లపై క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నామని వెల్లడించారు. ఈ చర్య రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు , తూకం యంత్రాలు , మాయిశ్చర్ మీటర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని , ధాన్యం తేమ శాతం పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తీసుకు వచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే



కొనుగోలు చేసి , చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కేంద్రాల వద్ద తాగునీరు , ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని , రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని , బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు , మండల , గ్రామాల ప్రజాప్రతినిధులు , నాయకులు , ఐకేపీ ప్రతి నిధులు , రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీపీ జడ్పీటిసి స్థానాలను ఎస్టీలకు కేటాయించాలి

- బిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్



**గరేడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 20:** రానున్న ఎంపీపీ జడ్పిటిసి రిజర్వేషన్ కేటాయింపుల్లో గరిడేపల్లి మండలానికి ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఎస్టీ రిజర్వుడు కేటాయించాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గరిడేపల్లి మండలం ఏర్పడినప్పటి నుంచి ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఇప్పటిదాకా ఎస్టీలకు కేటాయించలేదని రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్ లో ఈ రెండు స్థానాలను ఎస్టీలకు కేటాయించాలని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎంపీపీ జడ్పిటిసి ఎలక్షన్ ఈసారి గరిడేపల్లి మండలానికి గిరిజనుల కేటాయించాలని కోరారు మండలంలో ఉన్న ఎస్సీ బీసీ అన్ని సామాజిక వర్గాల వారు ఈ పదవుల పొందినారు అని కేవలం గిరిజనులు మాత్రమే ఎంపీపీ జడ్పిటిసి పదవులను రిజర్వేషన్ రాక ఇప్పటిదాకా అనుభవించలేకపోయారని కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కేటాయింపుల్లో జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్ ఎస్టీలకు కేటాయించి గిరిజనులకు తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మలి దశ ఉద్యమకారులు గుగులోతు నీలా హేమ్లా నాయక్ బాలు నాయక్ నరేందర్ నాయక్ రవీందర్ నాయక్ రామన్ నాయక్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ మడలేశ్వర స్వామి ప్రధమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**ప్రజావాణి ఏప్రిల్ :20కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**ఈ రోజు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మడలేశ్వర స్వామి ప్రధమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,శ్రీ పరభావనమ సంవత్సరం వైశాఖ శుద్ధ వీధియా శ్రీమండలేశ్వర స్వామి దేవాలయ మాత్తడి, సోమవారం రోజున ఉదయం అష్టతర కళాశాలతో శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణము ఓడి బియ్యం కార్యక్రమం, అనంతరం అన్న ప్రసాదం జరిగింది, పట్టణ పుర వీధుల కుండ శోభాయాత్ర గారు వచ్చి సీతాలమ్మ ఈదమ్మ ఎల్లమ్మ బోనం సమర్పించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రజక సంఘం అధ్యక్షులు, నర్సల్లా మహేష్, ఉపాధ్యక్షులు, రాచకొండ నరేష్, కార్యదర్శి, అంకరాజు సంపత్, ఇస్త్రీ మహేష్,రాజు, అశోక్, కృష్ణ,దేవరాజ్ ఉన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్....

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.
- హజరైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం , మండల పరిధిలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలతో కలసి పాల్గొన్నారు. ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ముందుగా ఆయన యాదగిరిగుట్ట బస్ స్టాండ్ , పాతగుట్ట రోడ్డులో వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ 2 , 3వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రహదారి సౌకర్యాలు మెరుగు పడటం వల్ల ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. మండల పరిదిలోని గౌరాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాదగిరిగుట్ట ప్రజలకు నాణ్యమైన



వైద్యం అందు బాటులోకి తీసుకురావడం కోసం 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. భవిష్యత్తులో ఈ ఆస్పత్రి ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్ట ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని , మౌలిక సదు పాయాలు , ఆరోగ్యం , వ్యవసాయం , గృహ నిర్మాణం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని





తెలిపారు. ప్రజల అవసరాల మేరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

## మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 20**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని చౌడేపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భక్తి, సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించాయి. ఈ వేడుకలకు మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ప్రధానంగా నాయకత్వం వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అభీష్టద మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యసంపద





కలగాలని కోరుతూ ప్రత్యేక అర్చనలు చేశారు. ఆయన 76వ జన్మదినాన్ని సూచిస్తూ 76 కొబ్బరికాయలను సమర్పించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి నేతృత్వంలో టిడిపి నాయకులు ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా బాధితులకు ధైర్యం నింపుతూ, పార్టీ సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనకు మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 55 అర్జీల స్వీకరణ.
- సంబందిత అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 55 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత



అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అందులో రెవిన్యూ శాఖ 40 ,మున్సిపాలిటీ 5 , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2 , జిల్లా పంచాయతీ 2 ,జిల్లా విద్యా శాఖ 2,కో-ఆపరేటివ్,ఎస్సీ



కార్పొరేషన్,చేనేత, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి,వివిధ శాఖలజిల్లా అధికారులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ & సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి...

- హజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 56 మంది లబ్ధిదారులకు రూ. 19,69,500/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు రూ. 76,08,816/- విలువ గల కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకొని అమలు చేస్తున్న పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని



తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడు తున్నాయని , అలాగే అత్యవసర పరిస్థితుల్లో సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రజలకు ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు , గ్రామ సర్పంచులు , సీనియర్ నాయకులు , పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## చౌడేపల్లి బస్టాండ్ కూడలిలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా

- భారీ కేక్ కటింగ్, అన్నదానంతో టిడిపి శ్రేణుల సేవా కార్యక్రమాలు





**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 20**రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా చౌడేపల్లి బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీపతి రాజు, సింగిల్ విండో చైర్మన్ పగడాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్‌ను ప్రజలకు పంచిపెట్టి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరం ద్వారా వందలాది మందికి భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి విశేషమని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న దూరదృష్టి గల నాయకుడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ

- కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలు



**ప్రజావాణి ఏప్రిల్ :20 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**కామారెడ్డి జిల్లా కేంద్రంలో విజన్ జూనియర్ కళాశాలలో ఇటీవలే పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉచిత మెటీరియల్ ను డైరెక్టర్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు,ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారికి ఉచితంగానే పాలిటెక్నిక్ మెటీరియల్ అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. సరియైన ప్రణాళికతోనే పాలిటెక్నిక్ లో సీటు సాధించడం జరుగుతుందని దానికి కావాల్సిన శిక్షణను అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని అన్నారు.

## పుంగనూరులో క్రీడా మైదానానికి రంగం సిద్ధం

- యువత చిరకాల కోరిక నెరవేర్పు దిశగా అడుగులు



**మన ప్రజావాణి పుంగనూరు, ఏప్రిల్ 20:**పుంగనూరు పట్టణ యువత ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునాతన క్రీడా మైదానం ఏర్పాటు దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న 'జనవాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, ఈ కార్యక్రమంలో యువత ప్రధానంగా క్రీడా మైదానం ఏర్పాటుపై తమ విన్నపాన్ని వ్యక్తం చేశారు. యువత అభ్యర్థనపై తక్షణమే స్పందించిన జనసేన పార్టీ పుంగనూరు ఇంచార్జి సిరివేలు గంగాధర్ (చిన్న రాయల్) రాష్ట్ర క్రీడా అసోసియేషన్ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఆయన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర క్రీడల అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ సోమవారం పట్టణంలోని శుభారం కళాశాల మైదానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, మైదానం ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికను త్వరలో సిద్ధం చేసి, పనులను ప్రారంభిస్తామని తెలిపారు. యువతకు ఆధునిక క్రీడా వసతులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇదే విషయంపై చిన్న రాయల్ మాట్లాడుతూ, "పుంగనూరు యువత కోరికను తీర్చడం నా బాధ్యత. త్వరలోనే స్థానిక ఆటగాళ్లకు సొంత క్రీడా మైదానం అందుబాటులోకి తీసుకువస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన విద్యార్థులకు పోటీలు బహుమతుల ప్రదానం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 20:**భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చౌడేపల్లి మండలంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కలిసి మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టల్ (బాలురు, బాలికలు) విద్యార్థుల కోసం వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అంబేద్కర్ జీవిత విశేషాలు, సమాజ సేవ, సమానత్వంపై విద్యార్థులు రాసిన వ్యాసాలు, చిత్రాలు ఆకట్టుకున్నాయి. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం అన్ని విద్యార్థులకు స్వీట్స్ మరియు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అంబేద్కర్ ఆలోచనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాటారం సభకు తరలివెళ్లిన సుందిల్ల కాంగ్రెస్ శ్రేణులు





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 20:**మంథని నియోజక వర్గం కాటారం లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మంత్రి శ్రీదర్ ,పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు హాజరయ్యేందుకు సుందిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహంగా బయలుదేరారు. గ్రామం నలుమూలల నుంచి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని సభ విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధి దిశగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతుగా ఈ సభకు హాజరవుతున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం దృష్టి రాష్ట్రానికి కొత్త దిశను చూపుతోందని కొనియాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలతో గ్రామంలో ఉత్సాహభరిత న్ నినాదాలు చేస్తూ కాటారం వైపు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అన్ని విభాగాల శ్రేణులు యువత,మహిళలు ఉన్నారు.

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ను మర్యాద పూర్వకంగా కలిసిన కొత్త డీఎస్పీ పి. భవానీ



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు కొత్తగా చార్జీ తీసుకున్న డీఎస్పీ పి భవానీ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిఎస్పీ బి వెంకట అప్పారావు అలాగే మరో డీఎస్పీ ను జిల్లా పోలీస్ అధికారులు బదిలీ చేశారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన డీఎస్పీ పి భవానీ ఎమ్మెల్యే గౌతు శిరీష ను కలిసారు.

## కలెక్టరేట్లో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు...

- విలువలను ప్రచారం చేసిన మహనీయుడు బసవేశ్వర.
- రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20**అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం , న్యాయం , ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు అని ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరం లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి హాజరై , జ్యోతి ప్రజ్వలన గావించి , బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అధికారులు , వివిధ కుల సంఘాల ప్రతినిధులు , కార్యదర్శులు , అధ్యక్షులు , తదితరులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాహితీ , గౌడ కమ్యూనిటీ సభ్యులు , ఇతర కుల సంఘాల నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరకగూడెం మండలంలో ఆదివాసి సంఘాల సమక్షంలో నూతన జేఏసీ ఏర్పాటు



**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఏప్రిల్ 20:**కరకగూడెం మండలంలోని పద్మాపురం గ్రామంలో సోమవారం ఆదివాసి సంఘాల సమన్వయంతో నూతన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ను ఏర్పాటు చేశారు. ఇంతకుముందు కొనసాగుతున్న తాత్కాలిక జేఏసీ కమిటీని రద్దు చేసి, కొత్త కమిటీని ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది. నూతన జేఏసీ కన్వీనర్గా సోలం రామారావును ఎంపిక చేయగా, అధ్యక్షుడిగా గోగ్గల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పోలెబోయిన ప్రేమ్ కుమార్ను ఎన్నుకున్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఆదివాసి సంఘాల నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షుడు గోగ్గల కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోగ్గల సతీష్, సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు చందా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి తొలేం రామారావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ఆధార్ సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్, ఏటిఏ మండల అధ్యక్షుడు మలకం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి పోలెబోయిన మోహన్ రావు, టీజీటీఎఫ్ మండల అధ్యక్షుడు పోలెబోయిన గంగరాజు, హెల్త్ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షుడు పోలెబోయిన కృష్ణయ్య, గోగ్గల నరసింహారావు, ఆదివాసి మహిళా నాయకురాలు పూనెం శ్యామ్ కుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఆదివాసి గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీగా హాజరై నూతన జేఏసీ కమిటీకి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల సాధన, అభివృద్ధి కార్యక్రమాలపై సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పోషణ పక్వాడ -- స్మార్ట్ ఫోన్ల పంపిణీ -- శ్రీమంతాల వేడుకలు ఘనంగా నిర్వహణ





**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం, ఏప్రిల్ 20:**అశ్వాపురం మండలంలోని రైతు వేదికలో సోమవారం నాలుగు ముఖ్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. మొదటగా నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార లోపాలను తగ్గించే దిశగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఎదుగుదల పర్యవేక్షణతో పాటు సమతుల్య ఆహారంపై సూచనలు అందించారు. అనంతరం అంగనవాడి టీచర్లకు 75 స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక సదుపాయాల వినియోగంతో అంగనవాడి సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని, సమాచారాన్ని త్వరితగతిన నమోదు చేయడం ద్వారా సేవల నాణ్యత పెరుగుతుందని తెలిపారు. తదుపరి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించి, వారికి పోషకాహార కిట్లను అందజేశారు. తల్లి మరియు శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. అలాగే ఆరు నెలల లోపు బాలికల పుట్టినరోజు వేడుకలను నిర్వహించి, వారికి ఆశీర్వాదాలు అందించారు. సమాజంలో ఆడపిల్లల ప్రాధాన్యతను గుర్తించి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తల్లి -- ఆరోగ్యవంతమైన శిశువు -- అభివృద్ధి చెందిన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో రేవతి, ఏడబ్ల్యుటి శారద, దేవకుమారి, ఎంపీడీవో, ఎమ్మార్వో, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి...

- ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే నిర్వహించాలి.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29** జిల్లా సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలోని మినీ హాల్ లో జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ నేతృత్వంలో సమావేశం జరిగింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల విభాగధిపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం మనోహర్ మాట్లాడుతూ కీటక జనత వ్యాధుల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి వ్యాధులను అరికట్టాలని సూచించారు. ప్రతి శుక్రవారం "ఫ్రై డే డే..డ్రై డే" కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నీటి నిల్వలు , మురికి కాల్వలల్లో నీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. నిల్వ నీటిలో దోమల లార్వాలు అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ , థీమా ఫాస్ వంటి రసాయనాలను చల్లి లార్వ అభివృద్ధిని అరికట్టడం వల్ల దోమల వ్యాప్తిని నివారించ వచ్చు అన్నారు. పాఠశాలలు , వసతి గృహాలు పరిశుభ్రతను పెంపొందించి వ్యాధుల బారిన పడకుండా చూడాలని సూచించారు. డిపిఆర్ఓ నాగిరెడ్డి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ వంశీకృష్ణ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నివారణకు అన్ని విభాగాల అధికారులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామకృష్ణ , డాక్టర్ వీణ , మున్సిపల్ , విద్యాశాఖ , పంచాయతీరాజ్ , ఐసిడిఎస్ , డిపిఆర్ఓ , సోషల్ వెల్ఫేర్ , బిసి , ఎస్టి , వెల్ఫేర్ గ్రామీణ నీటి సరఫరా విభాగం , జిల్లా మలేరియా విభాగ తదితర అధికారులు పాల్గొన్నారు.

## 45 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 20:**ఐటీఐ పునరుద్ధరణ పనులు, మార్కెట్ యార్డ్లో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ ఐటీఐ పునరుద్ధరణ పనులు మరియు మార్కెట్ యార్డ్లో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చేపడుతున్న అభివృద్ధి పనులు వచ్చే 45 రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనుల నాణ్యతలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పనుల అమలులో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన వనరులను సకాలంలో అందుబాటులో ఉంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యుత్ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష...

- మండలంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలి.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ గ్రామీణ నీటీ సరఫరా అధికారులతో సోమవారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించగా.. మండల నాయకులు , గ్రామాల ప్రజాప్రతినిధులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వేసవి కాలంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కరెంట్ పోల్స్ , ట్రాన్స్ఫార్మర్లు , విద్యుత్ లైన్లలో ఎక్కడైనా లోపాలు తలెత్తిన వెంటనే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోర్లు , ఓవర్ హెడ్ ట్యాంకులు , పైప్‌లైన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి పరిష్కరించాలని , విధుల్లో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక శాసనసభ్యులు హెచ్చరించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ , ఆర్ డబ్ల్యు ఎస్ శాఖలకు చెందిన అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ అధికారుల సంఘం డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ...

- పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20ద:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో సోమవారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు చేతుల మీదుగా ఆవిష్కరించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణ అధికారి (సిఈఓ) ఎన్. శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందాడి ఉపేందర్ రెడ్డి , జిల్లా టీజీవో కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ , జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కార్యదర్శి నవీన్ ఎంపీడీవో యాదగిరిగుట్ట , భాస్కర్ ఎంపీడీవో పోచంపల్లి , రాములు ఎంపీడీవో రామన్నపేట , రాముల నాయక్ ఎంపీడీవో ఆత్మకూర్ , బాలాజీ ఎంపీడీవో మోత్కూర్ మొదలగువారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి...

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు సూచన.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి ఏప్రిల్ 20**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.సోమవారం హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు , ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు) , సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్య వేక్షించాలని ఆదేశించారు. బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకం పై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున,వారి సహకారాన్ని సమర్థవంతం గా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్య వేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం , పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , భువనగిరి తాసిల్దార్ జగన్మోహన్ ప్రసాద్ , ఎలక్షన్స్ సెల్ సూపర్డెండ్ కృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- జడ్పీ సీఈవో బి. గౌతమ్ రెడ్డి



**రాయికల్; ఏప్రిల్ 20 (ప్రజావాణి):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని జెడ్పిసిఈఓ బి గౌతమ్ రెడ్డి అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల (బాలురు) పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, శౌచాలయాలు, త్రాగునీరు, భోజన సౌకర్యాలు,వంట సామాగ్రి నాణ్యత లను ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి, ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి శ్రీహరి,8వ వార్డు సభ్యులు అనుమల్ల రాజ్‌కుమార్, కారోబార్ రాజేందర్, ప్రిన్సిపాల్ స్వప్నకుమారి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గంగ ప్రసాద్,డిప్యూటీ వార్డెన్ కిషోర్,హెల్త్ సూపర్వైజర్ నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ప్రీ-స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**రాయికల్, ఏప్రిల్ 20 (ప్రజావాణి):** రాయికల్ మండలం అల్లీపూర్ సెక్టార్‌లోని కుమ్మరిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ-స్కూల్ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను సర్పంచ్ గుమ్మడి సంతోష్ అధ్యక్షతన, ఐసిడిఎస్ సిడిపివో మమత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపివో మమత మాట్లాడుతూ 2018 సం.లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ పక్వాడ కార్యక్రమం భారతదేశ జనాభా ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.విహెచ్ఎస్ఎన్‌డి లో పిల్లల బరువులు, ఎత్తులు చూసి లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ గురించి చిన్నారుల తల్లిదండ్రులకు తెలపడం జరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యం, మెదడు ఎదుగుదల చాలా కీలకమని, పోషకాహార అలవాట్లలో మార్పు తీసుకురావడానికి సమతుల్య ఆహారం, తరచుగా వివిధ రకాల పోషకాలు కలిగిన చిన్న భోజనాలు, 2-3 గంటలకు ఒకసారి చిన్న భోజనాలు ఇవ్వడం జరుగుతుందని, ఇది శక్తి స్థాయిలను నిర్వహించడానికి పెరుగుదలకు సహాయపడుతుందని, నీటి సమతుల్యత కొరకు, తరచూ నీరు, పాలు, పండ్ల రసాలు ఇవ్వాలన్నారు.పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా 0-6 సం. పిల్లలతో బొమ్మల తయారీ, ఇసుకతో ఆటలు ఇలాంటి స్వేచ్ఛాయుత ఆటల వలన శారీరక ఆరోగ్యం, మెదడు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3-6 సం. పిల్లలకు వారి అభివృద్ధి నివేదికలు గుర్తించి స్టార్స్ ఇచ్చి ప్రతి ఇయర్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తామన్నారు. ఇది తల్లితండ్రుల సమక్షంలో పిల్లలు నేర్చుకున్న వాటితో ప్రదర్శన నిర్వహించడం జరిగిందని అన్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. పోషకాహారం తోనే దేశ ఆరోగ్యం అన్నారు. పోషకాహారం పై ప్రతిజ్ఞ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన చేసి గుడ్లు, బాలామృతం, టీహెచ్ఆర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, ఏఎన్ఎం ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి కె. రాజేష్, కారోబార్ రాజేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి,ఆశా కార్యకర్త సుష్మ, రజిత,అంగన్వాడీ టీచర్లు పద్మావతి,వనిత, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







**కోదాడ ఏప్రిల్ 20,ప్రజావాణి :** ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ స్నేహలత మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని అని అన్నారు. చిన్నతనము నుండే ఎదగాల్సిన గమ్యాన్ని గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన కలగ చేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు ప్రభుత్వానికి సూచించారు







**జమ్మికుంట ఏప్రిల్ 20 (ప్రజావాణి):**హుజురాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారురైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారుముఖ్యంగా తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని అనవసరంగా కోతలు విధించకుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని సూచించారురైతులు మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలనితూకం హమాలి రవాణా చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వానికి ఎమ్మెల్యే తెలిపారురైతు లకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు ప్రజాప్రతినిధులు రైతులునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ.. ఒకరు మృతి





**నల్గొండ జిల్లా//ప్రజావాణి//ఏప్రిల్ 20 :**నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలోని శెషిలేటి వాగు సమీపంలో ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలకు ప్రకారం.. గుర్రంపోడ్ మండలం తెరాటి గూడెం గ్రామానికి చెందిన చిరబోయిన శ్రీకాంత్ (22),పోచంపల్లి గ్రామానికి ఈరటి హరికృష్ణ ఇద్దరు నల్గొండ నుండి గుర్రంపోడ్ కి స్కూటీ (TG07G1941)పై వస్తుండగా గుర్రంపోడ్ సమీపంలోని శెషిలేటి వాగు సమీపంలో దేవరకొండ వైపు నుండి నల్గొండకు వెళ్తున్న లారీ (TS04UA9174) ఢీ కొట్టడంతో స్కూటీ నడుపుతున్న హరికృష్ణ చెట్ల పొదల్లో పడగా, వెనక కూర్చున్న శ్రీకాంత్ ఎగిరి లారీకి తగిలి రోడ్డుపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య అంజలి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


# రాయపోల్ గ్రామ మాజీ ఎంపీటీసీ దత్త రెడ్డి మృతి


- ఎంపీటీసీ గా గ్రామస్తులకు సేవలు.



**రాయపోల్ ఏప్రిల్ 20.( ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు.మాజీ ఎంపీటీసీ బాగన్నగారి దత్త రెడ్డి 80 సోమవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు.అయన అప్పటి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు.గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించి సేవలు అందించారు. గ్రామ ప్రథమ ఎంపీటీసీ గా బాగన్నగారి దత్త రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు.రాయపోల్.తిమ్మక్కపల్లి ఎంపీటీసీగా గెలుపొందిన తర్వాత గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.గ్రామంలోనే ఉంటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు నిస్వార్థంగా సేవలు అందించారు.అయన గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు.గత 40 సంవత్సరాల నుంచి రాజకీయలో ఉండి ఉమ్మడి మండల మండల సీనియర్ నాయకునిగా గుర్తింపు ను తెచ్చుకున్నారు.అప్పటి దొమ్మట ఎమ్మెల్యే.మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి కి అత్యంత సన్నిహితుడిగా పేరు తెచ్చుకున్నారు.కాగా రాయపోల్ మాజీ ఎంపీటీసీ బాగన్నగారి దత్త రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది.అయన మృతి పట్ల దౌల్తాబాద్. రాయపోల్ మండల చెందిన పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.దత్త రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు....

# సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించిన ఎంఈఓ





**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 20:**మండలంలోని గడ్డిపల్లి లో ఉన్న బాలల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆయన వసతిగృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహంలోని మౌలిక సదుపాయాలను, హైజీన్, కిచెన్ రూమ్, టాయిలెట ్లను, విద్యార్థుల హాజరును, సిబ్బంది హాజరు రిజిస్టర్ వివరాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వరప్రసాద్, సిఆర్పి రాతికింది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**ప్రజావాణి శాయంపేట** :మండలంలోనీ తహరాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాల సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రం ఆవరణలో ఘనంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన హాజరై పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ పుణ్యవతి మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖ్యమని, గర్భిణీ స్త్రీల నుంచి పుట్టిన పిల్లల వరకు సరైన పోషణ అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం పిల్లలకు యూనిఫారాలను కూడా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావుల శ్రీనివాస్, ప్రీ స్కూల్ ట్రైనర్ రిజ్వానా, హైస్కూల్ హెడ్ మాస్టర్ రమేష్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ సుధాకర్, చలి వాగు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుక్కల తిరుపతి సెక్టార్ టీచర్లు మరియు ఆయాలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గం నుంచి జగిత్యాల సభకు భారీగా తరలిన ప్రజలు

- బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 20**:మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జగిత్యాలలో నిర్వహించిన బహిరంగ సభకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో ప్రజలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి బస్సులకు జెండా ఊపి సభకు బయలుదేరే కార్యక్రమాన్ని ప్రారంభించారు.దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి సుమారు 4,000 మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు జగిత్యాల సభకు తరలివెళ్లినట్లు తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజల పాల్గొనడం సభ విజయవంతానికి దోహదపడిందన్నారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంపై ప్రజల్లో అపారమైన విశ్వాసం ఉందని, ఆ విశ్వాసానికి నిదర్శనంగానే పెద్దపల్లి నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలు సభకు హాజరయ్యారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 20**:మండల కేంద్రమైన గరిడేపల్లిలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు కీసరి నాగయ్య కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రధానంగా ఐటీ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దేశంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్న హైదరాబాదును తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన పాలనలో అనేక సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల కు అమలుచేసి ఆదర్శంగా నిలిచారన్నారు. పార్టీ వ్యవహారాల్లో కూడా బీసీ అట్టడుగు వర్గాలకు అత్యున్నత స్థానాలను అందించి రాజకీయ పార్టీలలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందాలని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుతం పని చేస్తున్న చంద్రబాబు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలను మరింత గుర్తింపు పొంది చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాతకోటి లింగారెడ్డి తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**ప్రజావాణి శాయంపేట** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చి రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే వారిమధ్య బుచ్చి రెడ్డి గారు కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. అనంతరం మాట్లాడుతూ.. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు. తదనంతరం పలువురు బుచ్చిరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారపల్లి రవీందర్ చిందం రవి కొమ్ముల సదానందం డిటి రెడ్డి మైలారం ఉపసర్పంచ్ మసికే కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు అరికెళ్ల సుధాకర్, నాయకులు మామిడిపల్లి సాంబయ్య, గొర్రె కుమారస్వామి, ఏనుగుల అశోక్, అరికిళ్ల రవి, శ్రీరాముల అనిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పట్టభద్రుల దినోత్సవం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 20**:గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం-3లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ పట్ట భద్రుల దినోత్సవం అంగన్వాడి సూపర్వైజర్ ధరణి,టీచర్ల ఆధ్వర్యం లో ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు పట్టభద్రుల పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల భాగస్వామ్యం పిల్లల విద్యలో వారి పాత్ర, సమతుల్య పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడి సిబ్బంది పిల్లల ఆరోగ్యం పోషణ ప్రారంభ విద్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యక్రమంలోటీచర్లు కటకం ఉమాపోకల నాగమణి, విమలమ్మ, పుష్పాంజలి, తిరుపతమ్మ, పిల్లలు పాల్గొన్నారు

# శ్రీదుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవీందర్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేసిన

- ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట ఏప్రిల్ 20 ప్రజావాణి** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం పరిధిలో ఉన్న శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో చైర్మన్ ముద్దమల్ల రవీందర్ అలాగే పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేయడం జరిగిందిఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిమాన్వితమైన దుబ్బ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చైర్మన్ అలాగే పాలకవర్గం వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని ఆ దేవుని ప్రార్థించారుదేవస్థానానికి వచ్చేటటువంటి భక్తులకు ప్రజలకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దేవస్థానం ఇంకా







మరింత అభివృద్ధి పథంలో ముందుకు పాలకవర్గం తీసుకువెళ్లాలని కోరారుఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు శ్రీనివాస్ అశోక్ నెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# పలాస లో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో క్లాస్ లు ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష

- పలాసకు విశ్వ విద్యాలయ తెస్తామన్నాము ..తెచ్చాం..
- గత ప్రభుత్వము తప్పుడు ప్రచారం చేసారు..
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారము తో కేంద్రీయ విద్యాలయాన్ని ఇక్కడ ప్రారంభించాము
- పలాస ఉద్దానంలో కేంద్రీయ విశ్వ విద్యా లయము ఇచ్చిన కూటమి పెద్దలకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే గౌతు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** :పలాస లో కేంద్రీయ విద్యాలయము లో తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాసలో. కేంద్రీయ విద్యా లయము రావడాన్కి ముక్యంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక కృషి ఉందని ఎమ్మెల్యే గౌతు శిరీష కొనియాడారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ కృషి కూడా అంతే ఉందని స్పష్టము చేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలు. స్టేట్ లో నాలుగు ప్రాంతాలకు. మంజూరు అయితే మారు మూల ప్రాంత మైన పలాస కు కేంద్రీయ విద్యా లయము రావడము వెనుక కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారము ఎంతో ఉందని , అందుకు పలాస ఎమ్మెల్యే గౌతు





శిరీష పట్టుదల కూడా ఉందని కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమము లో.ఏపీటీసీ చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్





పీరుకట్ల విఠల్ అలాగే ప్రముఖ నేతలు పలువురు ఉపాధ్యాయులు , ఇతర అధికారులు పాల్గొన్నారు..

# రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పెద్ద ఎత్తున రైతులు హాజరై మహాసభలు జయప్రదం
- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, శీలం అశోక్

**జమ్మికుంట ఏప్రిల్ 20( ప్రజావాణి)**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 23, 24,25 తేదీల్లో జరగనున్నాయని23న వేలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందనీ జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు హాజరై మహాసభలు జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ పేర్కొన్నారుఈ మేరకు సోమవారం ఒక పత్రిక ప్రకటన విడుదలచేశారుతెలంగాణ రైతు సంఘం రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ బహుళ జాతి సంస్థలకు కార్పొరేట్లకు దోచిపెడుతుందన్నారుఈ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకోవడం జరుగుతుందన్నారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించి,భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారుఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను



చర్చించి వాటి పరిష్కారం కోసం తీర్మానాలను చేస్తుందన్నారు. రైతాంగ ప్రధాన సమస్యలైన గిట్టుబాటు ధర బీమా సౌకర్యం బోనస్ రైతు భరోసా రైతు బీమా బ్యాంకు రుణాలపై నిరంతరం రైతులను ఐక్యం చేస్తూ పోరాడుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, సీటు ప్లస్ 50% లెక్కగట్టి అన్ని పంటలకు మద్దతు ధరలుకల్పించాలన్నారుదేశవ్యాప్తంగారైతు విమోచన కమిషన్ వేసి అన్ని రకాల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు దేశవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుని మరణించిన ఒక్కో రైతు కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలనీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీడిమాండ్.చేశారుప్రొఫెసర్ జయతి గోష్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు55 సంవత్సరాల నుండి ప్రతి రైతుకు పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారుఅన్ని రకాల పంటలకు క్వింటాల్కు500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారుసన్నా చిన్న కారు రైతులకు ఎరువులు పురుగు మందులు ఉచితంగా సరఫరా చేయాలన్నారు23న జరిగే భారీ బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు హాజరై మహాసభను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

# తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఖండన

**ప్రజావాణి ప్రతినిధి పోనవరం మండలం ఏప్రిల్ 20** :పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం సీతారామయ్య గారు సిపిఎం పార్టీకి నేను చెప్పే విషయం ఒకటి అండి మొన్న గండి కొత్తగూడెం గ్రామంలో మీ పార్టీకి చెందిన 24 కుటుంబాలు టిడిపిలో చేరినట్టు చెప్పారు మా పార్టీ వాళ్లు వెళ్లి కండువాలు కప్పారు దానికి మీరు వాళ్లను ప్రలోభ పెట్టారని మాయ మాటలు చెప్పారని పోస్ట్ చేశారు దానికి మీరు తెలుగుదేశం పార్టీపై చేసిన విమర్శలకు మా మాజీ మండల అధ్యక్షుడు ప్రేమ్చంద్ గారు రాజకీయ విమర్శ మీపై చేశారు కానీ మీరు ప్రేమ్చంద్ గారి పై వ్యక్తిగత విమర్శలకు దిగారు అంటే ప్రేమ్చంద్ గారిపై రాజకీయ విమర్శ చేసే సత్తా మీకు లేదని అర్థమైంది మీరు బహిరంగ చర్చకు సిద్ధమా అన్నారుగా మరి ఎక్కడ మీరే తేల్చండి అన్నారు మరలా చిత్తశుద్ధితో చర్చ నుంచి పారిపోకండి అని రాశారు పారిపోవడానికి ప్రేమ్ చందు వ్యక్తి కాదు శక్తి పులి బిడ్డ అయినా ప్రేమ్చంద్ గారు మిమ్మల్ని బహిరంగ చర్చకు రమ్మంది గండి కొత్తగూడెం చేరికల మీద వాళ్లే మేము సిపిఎం మీద విరక్తితో టిడిపిలో చేరామని చెప్తున్నారు అక్కడే మీ పరువు పోయింది ఇంకా మీరు చర్చ అంటారు దేనికి ఇంకా మీరు ప్రేమ్చంద్ కు రాజకీయ విలువలు లేవని మాట్లాడారు అదే పనిగా పార్టీలు మారతాడని మాట్లాడారు మరి ఏ పార్టీలోనైనా దోపిడీకి పాల్పడ్డాడా వసూళ్లకు పాల్పడ్డాడా పార్టీ మీద బ్రతికే మనిషా మీ దృష్టిలో విలువలు అంటే ఏంటి ప్రజల పక్షాన పోరాటం చేయటంలో ప్రేమ్చంద్ అందవేసిన చేయి అధికారం లేకపోతే మాట్లాడలేదని చెప్పారు మరి ఆయన టిడిపి అధికారంలో



ఉన్నప్పుడే ఆయనకున్న మండల అధ్యక్ష పదవి రాజీనామా చేశారని మీకు తెలియదా మరి తర్వాత వైసిపి గవర్నమెంట్ లో చంద్రబాబు గారి అరెస్ట్ చేస్తే అది కరెక్ట్ కాదని ఇది తప్పుడు పోకడని ఆ పార్టీకి పనిచేయలేనని రాజీనామా చేసి సొంత గూటికి చేరారు అప్పుడు టిడిపి అధికారంలో ఉందా మరి మీరు ఎలా చెప్తారు అధికారంలో పార్టీలోనికి వెళ్తారని ప్రేమ్చంద్ గారు రాజకీయాల్లో కచ్చితంగా నిస్వార్థపరుడు రాజకీయాల్లో ఆయన్ని విమర్శించే స్థాయి మీకు లేదు ఒకవేళ విమర్శిస్తే మీరే సూర్యుడు మీద ఉమ్ము వేసినట్టే ఇంకా మీరు ప్రేమ్చంద్ ఒక పిల్ల బచ్చా అన్నారు ఆయన పిల్ల బచ్చా కాదు పిడుగు ఆ పిడుగు 2021లో మీ మీద పడింది గుర్తు చేసుకోండి మీరు రాజకీయ నైతికత గురించి మాట్లాడుతున్నారు మాటకొక పార్టీతో పొత్తు పెట్టుకుని మీకు రాజకీయ విలువలు ఉన్నాయా అధికారం కోసం కాదు పోరాటాల పార్టీ అని చెప్పే మీరు ఎంపీపీ పీఠం కోసం అనైతిక పొత్తులకు పాల్పడటం లేదా మరి మీకు ఏ పాటి రాజకీయ విలువలు వున్నాయి ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకోండి మీ పార్టీ మునిగిపోయే పడవ మీకు తెలుగుదేశం పార్టీని విమర్శించే అర్హత లేదు అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడు గారు గత ఐదేళ్లు ఎటువంటి అభివృద్ధి లేకపోయినా పోలవరం నిర్వాసితులకు ఎటువంటి న్యాయం జరగకపోయినా మీ నోరు పెగల్లేదు అటువంటి మీ నోళ్లు పనిచేసే ప్రభుత్వంపై లేస్తున్నాయి మీరే ఆలోచించుకోవాలి ఏం చేస్తున్నామని టిడిపి ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ కరక సర్వేశ్వరరావు కూనవరం

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# నారాయణ హైస్కూల అగ్రిమెంట్ వివాదం....

- స్కూల్ గేటుకు తాళం
- మేడిపల్లి పోలీస్ స్టేషన్లో పరస్పరం ఫిర్యాదు
- అయోమయానికి గురి చేసిన నారాయణ స్కూల్ విద్యార్థుల భవితవ్యం??

**మేడిపల్లి ఏప్రిల్ 20 (మన ప్రజావాణి)**బోడుప్పల్ నారాయణ స్కూల్ భవనానికి సంబందించి లీజ్ వ్యవహారంలో భవన యజమానికి, స్కూల్ యాజమాన్యానికి మధ్య ఏర్పడిన వివాదంతో నారాయణ హైస్కూల్ మూసివేతకు కారణమైంది. ఈ నెల్ల 23 తేదీ వరకు నడపాల్సిన స్కూల్ ఊహించని విధంగా సోమవారం స్కూల్ కు వచ్చిన వందలాది మంది విద్యార్థులకు ప్రధాన గేట్ తాళం వేసి ఉండటంతో ఇళ్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది.అటు భవన యజమానికి,ఇటు స్కూల్ యాజమాన్యానికి మధ్య రగులుతున్న లీజ్ వ్యవహారం స్కూల్లో చదువుతున్న సుమారు 1500 మంది విద్యార్థుల జీవితాలను అయోమయంలోకి పడవేసింది.విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.లీజ్ అగ్రిమెంట్ గడువు ముగియడంతోనే తాము తమ భవనానికి తాళం వేయాల్సి వచ్చిందని భవన యజమాని స్పష్టం చేశారు.ఆరు నెలల క్రితమే తాము స్కూల్ యాజమాన్యానికి భవనాన్ని ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చామని.అయితే తమ నోటీసులకు సమాధానం చెప్పకుండా తామిచ్చిన లీజ్ అగ్రిమెంట్ను ఫోర్జరీ సంతకాలు చేసి కోర్టుకు వెళ్లి స్తే తెచ్చుకున్నారని భవన యజమాని ఆరోపించారు. తాము నారాయణ హైస్కూల్కు 2015 సంవత్సరంలో పది సంవత్సరాలకు రాలకు లీజ్ అగ్రిమెంట్ చేశామని.లీజ్ అగ్రిమెంట్ పూర్తి అయి సంవత్సరం కావస్తున్నా స్కూల్ యాజమాన్యం తమ సంతకాలను ఫోర్జరీ చేసి డాక్యుమెంట్లను ఆర్జిడికి,




డిఈవో,ఎంఈవోలకు మళ్ళీ స్కూల్ అనుమతి వందలాది మంది విద్యార్థులకు ప్రధాన గేట్ తాళం వేసి ఉండటంతో ఇళ్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది.అటు భవన యజమానికి,ఇటు స్కూల్ యాజమాన్యానికి మధ్య రగులుతున్న లీజ్ వ్యవహారం స్కూల్లో చదువుతున్న సుమారు 1500 మంది విద్యార్థుల జీవితాలను అయోమయంలోకి పడవేసింది.విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.లీజ్ అగ్రిమెంట్ గడువు ముగియడంతోనే తాము తమ భవనానికి తాళం వేయాల్సి వచ్చిందని భవన యజమాని స్పష్టం చేశారు. ఆరు నెలల క్రితమే తాము స్కూల్ యాజమాన్యానికి భవనాన్ని ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చామని, అయితే తమ నోటీసులకు సమాధానం చెప్పకుండా తామిచ్చిన లీజ్ అగ్రిమెంట్ను ఫోర్జరీ సంతకాలు చేసి కోర్టుకు వెళ్లి స్తే తెచ్చుకున్నారని భవన యజమాని ఆరోపించారు. తాము నారాయణ హైస్కూల్కు 2015 సంవత్సరంలో పది సంవత్సరాల కు లీజ్ అగ్రిమెంట్ చేశామని.లీజ్ అగ్రిమెంట్ పూర్తి అయి సంవత్సరం కావస్తున్నా స్కూల్ యాజమాన్యం తమ సంతకాలను ఫోర్జరీ చేసి డాక్యుమెంట్లను ఆర్జెడికి, డిఈవో,ఎంఈవోలకు మళ్లీ స్కూల్ అనుమతి పొడిగింపుకోసం దరఖాస్తు చేసుకుందని స్కూల్ యజమాని వెల్లడించారు. నారాయణ స్కూల్ యాజమాన్యం చేసిన సంతకాల ఫోర్జరీ వ్యవహారంపై తాము జనవరి నెలలోనే మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. అంతేకాకుండా కోర్టును తప్పదోవ పట్టించిన అంశాన్ని తాము న్యాయస్థానం దృష్టికి తీసుకెళతామన్నారు. ఇదిలా ఉండగా తమకు భవన యజమాని 2027 సంవత్సరం వరకు లీజ్ అగ్రిమెంట్ ఇచ్చారని. తమకు చెప్పకుండా స్కూల్ భవనానికి తాళం వేడయం ఎంతవరకు సమంజసమని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. ఈ మేరకు తాము భవన యజమానిపై మేడిపల్లి పోలీసులు ఫిర్యాదు చేశామని నారాయణ స్కూల్ యాజమాన్య ప్రతినిధి వెల్లడించారు.అయితే నారాయణ స్కూల్ భవన లీజ్ వ్యవహారం పరిష్కారం కాకముందే సదరు భవనాన్ని గ్లోబల్ మైండ్ స్కూల్ యాజమాన్యానికి అగ్రిమెంట్ చేయడాన్ని నారాయణ స్కూల్ యాజమాన్యం తప్పుపట్టింది.తాము జనవరి నెల 2వ తేదీ నుంచి పది సంవత్సరాల పాటు భవన యజమాని నుంచి తాము లీజ్ అగ్రిమెంట్ చేసుకున్నామని గ్లోబల్ మైండ్ స్కూల్ యాజమాన్యం వివరించింది. ఏప్రిల్ 17 తేదీ వరకు వార్షిక పరీక్షలు ఉన్నందున స్కూల్ యాజమాన్యం వద్దకు తాము రాలేదని,రానున్న విద్యా సంవత్సరం కోసం తాము భవనాన్ని స్వాధీనం చేసుకునేందుకు వచ్చామని గ్లోబల్ స్కూల్ యాజమాన్యం తెలిపింది. మూడు నెలల నుంచే తాము కొత్త అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించామన్నారు .ఈ విషయాన్ని నారాయణ స్కూల్ యాజమాన్యం దృష్టిలో ఉందన్నారు.అంతేకాకుండా దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి నారాయణ స్కూల్ యజమాన్యం స్కూల్కు ఎలాంటి పర్మిషన్ లేకుండా స్కూల్ను నడుపుతున్నారని, దీనిపై డిఈవో.ఎంఈవోలు నోటీసులు కూడా ఇచ్చారని స్పష్టం చేశారు.వచ్చే విద్యాసంవత్సరం నుంచి నారాయణ స్కూల్ను ఇక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నామని వెల్లడించారు.ఈ విషయమై రెండు స్కూళ్ల యజమాన్యాలు పరస్పరం మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నాయి.

## జోగిపేట రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 20** సంగారెడ్డి జిల్లా జోగిపేట్ ఈరోజు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల యందు తనిఖీలు నిర్వహించడం జరిగింది. కిచెన్ శానిటేషన్ మరియు పారిశుధ్య నిర్వహణ పరిశీలన, వంట పాత్రలు శుభ్రత, వాష్ ఏరియా శుభ్రత వంటకి వాడుతున్న సామాగ్రి నాణ్యత ఎక్స్పైరి డేట్లు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్, శానిటేషన్ ఇంచార్జ్ ప్రతిమ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దినకర్మ కార్యక్రమానికి హాజరైన పోచారం సురేందర్ రెడ్డి.



**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 20 ప్రజావాణి )** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన వంగ యాదగిరి గౌడ్ దినకర్మ కార్యక్రమానికి పోచారం సురేందర్ రెడ్డి హాజరయ్యారు వంగ యాదగిరి గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివారాలర్పించారు. ఈ కార్యక్రమానికి నాయకులు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్, విత్తన చట్టంతో రైతులకు నష్టం

- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి
- తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తే శిక్షించాలి
- కార్పోరేట్ల లాభాల కోసమే ప్రభుత్వ యంత్రాంగం
- రైతు సంఘం మూడవ జిల్లా మహాసభలు ప్రారంభం
- ఇరాన్, అమెరికా యుద్ధంతో ప్రజలకు కష్టాలు
- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగారెడ్డి

**కొండాపూర్ ఏప్రిల్ 20(ప్రజా వాణి):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యుత్, విత్తన చట్టాలతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగారెడ్డి అన్నారు. సోమవారం కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సంగారెడ్డి జిల్లా రైతు సంఘం మూడవ మహాసభలు నిర్వహించారు. మొదటగా మహాసభల సందర్భంగా ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో జంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం చేసేలా నూతన విత్తన చట్టం తీసుకువచ్చిందన్నారు. దేశంలో రైతులు తాము పండించిన పంటలలో నాణ్యమైన విత్తనాలను వారు పండించిన పంటల నుంచి తయారు చేసుకుంటారని, కానీ నూతన చట్టం వల్ల కార్పోరేట్ విత్తన కంపెనీలు తయారు చేసిన విత్తనాలనే కొనాలనే షరతు విధించారన్నారు. దీని వల్ల రైతులు తప్పనిసరిగా వారి వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా కార్పోరేట్ కంపెనీలు వారి దేశాలలో విత్తనాలు తయారు చేస్తాయని, వారి వాతావరణ పరిస్థితులు వేరే విధంగా ఉంటాయన్నారు. దీని వల్ల దేశంలో వాతావరణ పరిస్థితులు సరిపోకపోవడం వల్ల విత్తనాలు వేసిన పంటల దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. అదే విధంగా నూతన విద్యుత్ చట్టంతో రైతులకు ఇస్తున్న సబ్సిడీలు ఎత్తివేస్తారని, దీని వల్ల రైతులకు స్మార్ట్ మీటర్లు పెట్టి నెల నెలా రీచార్జ్ చేసుకోవాల్సి వస్తుందన్నారు. రైతు రీచార్జ్ చేసుకోకుంటే కరెంట్ కట్ అయిపోతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలకు బదులుగా నగదు బదిలీ రైతులకు చేయాలని చెబుతున్నారని, కానీ నగదు



బదిలీ ప్రభుత్వాలు చేస్తాయో చేయయో తెలియని పరిస్థితి ఉంటుందన్నారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి..

రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే ఆ దాన్యానికి ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఆరోపించారు. రైతులకు ప్రభుత్వం ఎంఎస్పీ నిర్ణయించాలని అందుకోసం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ప్రకారమే పంట దాన్యం కొనుగోలు చేయాలని, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టపడి పంటలు పండిస్తే వారు పండించిన పంటలకు గిట్టుబాటు రాక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, కేంద్రం తీసుకువచ్చిన నల్లచట్టాలు రద్దు చేయాలని కోరుతూ డిల్లీలో రైతులు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారని, అందులో ప్రముఖంగా ఏఐకేఎస్ సంఘం ముందుండి నడిపించిందని



తెలిపారు. ప్రస్తుతం అమెరికా-ఇజ్రాయిల్ దేశాలు సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలపై యుద్ధాలకు పాల్పడుతున్నారన్నారు. ఇరాన్ పై యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ దొరకక, నిత్యావసర ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

అసైన్డ్ భూముల పేరుతో భూములు లాక్కుంటున్న ప్రభుత్వం..

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్

సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పేరుతో అసైన్డ్ భూములను పేదల నుంచి గుంజుకుంటున్నారని రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.జయరాజ్ అన్నారు. మహాసభల సందర్భంగా పలు తీర్మాణాలను ప్రవేశపెట్టారు. పేదలకు 2005లో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా పట్టాలు అందుకున్న పేదలకు నేటికి పొజీషన్ చూపలేదన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మునిదేవునిపల్లి భూ పోరాటం చేసి 95 మంది రైతులకు పట్టాలు ఇప్పించడం జరిగిందన్నారు. ఇంకా మాందాపూర్ గ్రామంలో పేద రైతుల భూములను తీసుకుంటున్నారని, భూములు తీసుకోవడం ఆపివేయాలని రైతుల పక్షాన పోరాటం నిర్వహిస్తామన్నారు. సింగూరు జలాలను పూర్తి స్థాయిలో సాగుకు, తాగుకు జిల్లా వాసులకు ఇవ్వాలని, కుడి కాలువ నిర్మాణం పూర్తి చేసి కాలువల ద్వారా 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అదే జిల్లాలో ఉన్న 40వేల మంది కౌలు రైతులను గురించి గుర్తింపుకార్డులు ఇవ్వాలని వారికి పంట నష్టపోతే పరిహారం అందించాలన్నారు. అదే విధంగా స్వామినాథన్ కమీషన్ సిఫారస్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి గురించి గుర్తింపుకార్డులు ఇవ్వాలని వారికి పంట నష్టపోతే పరిహారం అందించాలన్నారు. అదే విధం గా స్వామినాథన్ కమీషన్ సిపారస్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, వ్యకాస జిల్లా కార్యదర్శి ఎం.నర్సింలు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, రైతు సంఘం నాయకులు రమేష్ గౌడ్, నర్సింహారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి సతీష్, వివిధ మండలాల రైతు సంఘం,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గుంజపడుగు గ్రామ పెద్ద చెరువు కట్ట మరమ్మతులకై పెద్దపల్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు.

- బిజెపి నాయకులు వీరబోయిన రాజేందర్ ఎల్క సదానందం.



**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని పెద్ద చెరువు కరకట్ట మొదటి తూము షట్టర్ డ్యామేజ్ వలన పైపులైను లీక్ అవుతుందని అలాగే చెరువు కట్టపై పిచ్చి మొక్కలు ఏర్పడి రైతులు చెరువు కట్ట పైనుండి పొ లాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని చైనేజ్ 160 నుండి 300 మీటర్ల వరకు కరకట్ట మరమ్మతులు చేసి రైతుల సమస్యలు వేసవికాలంలో పరిష్కరించాలని మంతని డివిజన్ నెంబర్ నాలుగు ఇరిగేషన్ అధికారికి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించినందుకు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ ను ప్రారంభించిన టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్

- స్కూల్స్ కాలేజీలు వేసవి సెలవుల సందర్భంగా ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ డాన్స్ క్యాంపును



**జమ్మికుంట ఏప్రిల్ 20 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో సోమవారం టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ హాజరై ప్రారంభించారుఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ అధినేత బూడిద ఆశిష్ రంగంలో వందలాది సినిమాలకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన గొప్ప అనుభవం ఉందని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు వేసవి సెలవులను వేసవి బావులలో ఈతలకు ఎందరో ప్రాణాలుకోల్పోతున్నారని మొబైల్ ఫోన్స్ ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో వెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు డాన్స్ కళ స్నేహభావాన్ని పెంపొందించడానికి శారీరక మానసిక ఉల్లాసానికి డ్యాన్స్ దోహదపడుతుందని కొనియాడారుఈ కార్యక్రమంలో అతిధులు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)శీలం శ్రీను 27 టి హెచ్ వార్డ్ కౌన్సిలర్ సాయిని రవి (టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్)సుంకరి రమేష్ (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుచించు రమ (12 టి హెచ్ వార్డ్ కౌన్సిలర్ దిడ్డీ రాము కుతడి తిరుపతి (18 టి హెచ్ వార్డ్ కౌన్సిలర్ గడ్డం దిక్షీత్.వడ్లకొండ రమేష్ పాతకాల ప్రవీణ్ ఇమ్మడి సతీష్ మంద వేణు దొడ్డే సదానందం తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి:

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఏప్రిల్ 20** పినపాక నియోజకవర్గంలో ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.వేసవి కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే



తెలిపారు. లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గాలివానల వల్ల విద్యుత్ వైర్లు తెగిపోవడం, చెట్లు కూలిపోవడం వంటి ఘటనలు జరిగినప్పుడు వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనులు ఉదయం 10 గంటలలోపు పూర్తి చేయాలని, మధ్యాహ్నం వేళల్లో విద్యుత్ నిలిపివేస్తే ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా, నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏఈలు, ఏడీఈలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో భద్రాచలం డివిజన్ విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్, ఏడీఈ ఉమామహేశ్వరరావు, లారెన్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో రహదారి నిర్మాణ పనులు పూర్తి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 20:**గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ పరిధిలో, కీతవారిగూడెం నుండి మునగాల వరకు నూతనంగా నిర్మించిన రహదారిలో వెలిదండ వద్ద ఉన్న బ్రిడ్జ్ సమీపంలో కొంత భాగం రహదారి మిగిలి ఉండేది. ఈ సమస్యను ఇటీవల హుజూర్నగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య అభివృద్ధి ప్రదాత నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం రూపంలో సమర్పించారు.ఈ విషయంపై మంత్రి వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో, కేవలం 15 రోజుల వ్యవధిలోనే మిగిలిన రహదారి పనులు పూర్తి చేయించారు ఈ సందర్భంగా వెలిదండ గ్రామ సర్పంచ్ చెనగాని సాంబయ్య మరియు గ్రామ ప్రజలు మంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దుబ్బ పల్లె నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తల తరలింపు.



**దుబ్బ పల్లి. మన ప్రజావాణి.** మంథనిమండలం దుబ్బపల్లి గ్రామం నుండి రైతు భరోసా విడుదల కార్యక్రమానికి గ్రామ ప్రజలను భారీగా తీసుకపోతున్నామని గ్రామ సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావులన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మరియు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి మహేష్ , దుబ్బ పల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పల్లికొండ రాజేందర్ తో పాటు ఉమ్మడి గ్రామపంచాయతీ కాంగ్రెస్ సీనియర్ సీనియర్ నాయకులు కుడుదుల రవి గారు బయలుదేరారు

## పలాస కాశీబుగ్గ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులుగా అంబికా ప్రసాద్, నారాయణరావు.

● గౌరవ అధ్యక్షులు,గా సీనియర్ జర్నలిస్టు ఎన్. చంద్రరావు





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా పలాస పలాస నియోజకవర్గ ప్రోగ్రెసివ్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రింట్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులుగా పి.అంబికా ప్రసాద్, యన్. నారాయణ రావు, గౌరవ అధ్యక్షులుగాసీనియర్ జర్నలిస్టు ఎన్ చంద్ర రావు, కోశాధికారిగా ఈశ్వర్ పాత్రో లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోమవారం స్థానిక ఓప్రైవేటు అతిథి గృహంలో పలాస నియోజకవర్గం ప్రోగ్రెస్ ప్రెస్ క్లబ్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఐక్యమత్యం తోనే హక్కులు సాధించవచ్చునని, నేటి తరంలో కూడా తలదించి మెలగాలంటే అది సాధ్యం కానీ పని అని అన్నారు. సభ్యులందరి సమ్మతితో యూనియన్ బాధ్యతలు అప్పగించినందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నంబాళ్ళ వాసుదేవరావు, గూడ ధర్మారావు, మనోజ్ కుమార్, ఎస్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద వేడు గ్రామంలో త్రాగు నీటి సమస్యకు పరిష్కారం

● అమెజాన్ సంస్థ సహకారంతో బోరు వేయించారు
● సర్పంచ్ రాజ సులోచన ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు

**షాబాద్, ఏప్రిల్ 20( ప్రజావాణి)**షాబాద్ మండల పరిధిలోని పెద్ద వేడు గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో, ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ సహకారంతో సోమవారం అంగన్వాడీ,ప్రాథమిక పాఠశాల అవరణలో కొత్త బోరు తవ్వించారు.గ్రామస్థులు గత కొన్నేళ్లుగా తీవ్ర నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో పరిస్థితి మరింత విషమంగా మారేది. ఈ నేపథ్యంలో సర్పంచ్ రాజ



సులోచన గ్రామ సమస్యను గుర్తించి, అమెజాన్ సంస్థను సంప్రదించారు. సామాజిక బాధ్యత కార్యక్రమం లో భాగంగా అమెజాన్ సంస్థ సహాయం అందించింది.సోమవారం తవ్వించిన బోరు ద్వారా ప్రస్తుతం గ్రామానికి తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని గ్రామస్థులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేసారు.ఇప్పటికైనా మా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి మంచి ఉదాహరణగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రాజెక్టులు కొనసాగించాలని సర్పంచ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చక్కటి దేవేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు పవన్, ప్రవీణ్,నరేష్, గ్రామస్థులు అశోక్,రాజు, బాలరాజు,వీరేందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, జగదీష్, కృష్ణయ్య, అమెజాన్ సురేష్,సుధాకర్ పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్

**తంగళ్ళపల్లి ప్రజావాణి ఏప్రిల్ 20** విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాల



ని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయపాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విస్తృత స్థలంతో, సౌకర్యవంతమైన వాతావరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. కార్యాలయ సిబ్బంది



బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఏప్రిల్ 20 (ప్రజావాణి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎండపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయంచు సదాశివ్ గుప్తా ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని, ఆయన నాయకత్వంలో తెలుగు రాష్ట్రాలు మరిన్ని విజయాలు సాధించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నలిమెల సముద్రాల రమేష్ గుప్తా, మడప సత్యనారాయణ, అర్ధవెల్లి



శంకరయ్య వీరితో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలింపు.

● బెస్తపల్లి సర్పంచ్. చిల్లపల్లి సర్పంచ్ ● శ్రీనివాస్. సంతోష్ కుమార్.




**బెస్ట్ పల్లి. చిల్లపల్లి. మన ప్రజావాణి.** మంథని మండలం బెస్ట్ పల్లి చిల్లపల్లి గ్రామ ప్రజలు ఈరోజు రైతు భరోసా విడుదల కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి భారీ బహిరంగ సభకు దుద్దిల్లశ్రీధర్ బాబు గారి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు గోపు సంతోష్ శ్రీనివాస్ లు గ్రామాల ప్రజలను భారీగా తీసుకొని బహిరంగ సభకు బయలుదేరారు

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**చిలుకూరు ఏప్రిల్ 20 (ప్రజావాణి):** చిలుకూరు లోని అంగన్వాడీ కేంద్రం 4 నందు జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి జి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరముల లోపు బాలలు కల్మషం లేని వారని దేవుళ్ళ తొ సమానం అని అన్నారు. నేటి ఈ స్ఫూర్తితో భవిష్యత్తు అంతా బంగారు బాట కావాలని మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సిరికొండ కవిత, ఆయా పుల్లమ్మ బాల బాలికలు వారి తల్లులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

## విజయవంతంగా ముగిసిన మాస్ పిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

■ క్రీడ మైదానంలో ప్రతిభే ప్రధానం,కులం,మతం కాదు
■ ముస్లిం ఐక్య సంఘం నేతలు ముజాహిద్ - హుస్సేన్
■ విన్నర్ టీమ్ తండర్ రాయల్స్ బుచ్చిరెడ్డిపాలెంద - రన్నర్ టీమ్ అగ్రెసివ్ షూటర్స్ ఖమ్మం
■ విజేతలకు నగదు టోపీ బహుకరించిన ముస్లిం ఐక్య సంఘం

**మధిర మన ప్రజావాణి ఏప్రిల్ 20** ఎర్రుపాలెం : క్రీడాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత దేశంలో ప్రతి పౌరుడు పై ఉందని,ఆ దిశగానే తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం క్రీడాకారుల ప్రోత్సహిస్తుంది అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ అన్నారు.మాస్ పిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ మైదానంలో ఏప్రిల్ 5న ప్రారంభమై టోర్నమెంట్ 14 రోజుల వరకు కొనసాగింది.ఈ టోర్నమెంట్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు వివిధ జిల్లా నుంచి పాల్గొన్నారు.టోర్నమెంట్ అయిపోయినాటికీ 44 జట్లు పోటీ పడగా ఆదివారం ఫైనల్ కి చేరుకున్న తండర్ రాయల్స్ బుచ్చిరెడ్డిపాలెం టీమ్,అగ్రెసివ్ షూటర్స్ ఖమ్మం టీమ్ విరుజట్టు హోరాహోరీగా తలపడ్డాయి ఫైనల్ గా 25 పరుగుల తేడాతో బుచ్చిరెడ్డిపాలెం టీమ్ విజేతగా నిలిచింది.దీంతో ఐక్య సంఘం ఆర్గనైజింగ్ టీమ్ విన్నర్ టీమ్ గా



తండర్ రాయల్స్ బుచ్చిరెడ్డిపాలెం,రన్నర్ టీమ్ గా అగ్రెసివ్ షూటర్స్ ఖమ్మంను ప్రకటించింది.ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఐక్య సంఘం నేతలు ముజాహిద్- హుస్సేన్ పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతమైందని,ఈ సందర్భంగా క్రికెట్ పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి, గెలుపొందిన టీములకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు,అభినందనలు తెలుపుతున్నామని సంఘం నేతలు మౌలానా షేక్ ముజాహిద్,షేక్ హుస్సేన్ సాహెబ్ తెలిపారు.క్రీడా మైదానంలో ప్రతిభే ప్రధానం, కులం,మతం కాదు అని క్రీడాకారులు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు వారు సూచించారు.విజయం అనేది రాత్రికి రాత్రే వచ్చేది కాదని,నిరంతర సాధన, ద్వారానే క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు.

ప్రతి టీమ్ పోటీపడి ప్రతిభ కనబరిచింది

ఐక్య సంఘం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుంది అని ప్రకటించిన తర్వాత కులమత బేధాలు లేకుండా వచ్చిన ప్రతి ఎంట్రీ నీ తీసుకున్నామని సంఘం నేతలు ముజాహిద్ హుస్సేన్ తెలిపారు.ఎంట్రీ నమోదు చేసుకున్న ప్రతి టీమ్ ఆడి వారి ప్రతిభ కనబరిచారని అన్నారు.

విజేతలకు టోపీ నగదు బహుమతి

మాస్ పిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ముస్లిం ఐక్య సంఘం నగదును టోపీని బహుకరించారు. విన్నర్ టీమ్ తండర్ రాయల్స్ బుచ్చిరెడ్డిపాలెంకు 75 వేల రూపాయలు,టోపీని ఐక్య సంఘం నేతలు ముజాహిద్ హుస్సేన్ అందించారు.ఇక రన్నర్ టీమ్ అగ్రెసివ్ షూటర్స్ ఖమ్మంకు 50వేల నగదు,టోపీని,సెమీ ఫైనల్ కు వచ్చినా ఒక్కొక్క టీమ్ కు 10 వేల రూపాయలు నగదు బహుమతి అందించారు.

## ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి డిసిఆర్బి డీఎస్పీ.

● ఏ, బాలాజీ నాయక్ ఆదేశాలు జారీ
● సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి.




**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ ఏ, బాలాజీ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై డీఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదా రులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డీఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 12 ఫిర్యాదుల్లో 02- భార్యభర్తల పిర్యాదులు 05- భూతగాదాల ఫిర్యాదులు 05 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.


## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గీకురు రవీందర్ నియామకం

● మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్

**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) ఉపాధ్యక్షుడిగా మాజీ ZPTC గీకురు రవీందర్ నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న సత్సంబంధాలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించింది.గతంలో ZPTCగా సేవలందిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన రవీందర్ గారి నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా రవీందర్ గారు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన గౌరవ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, పార్టీ అగ్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.రవీందర్ గారి నియామకంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా మరియు ప్రత్యక్షంగా కలిసి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆయన నాయకత్వంలో రాబోయే రోజుల్లో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!



పంజాబ్ కింగ్స్ ) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) భారీ ప్రమోషన్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ అటు కెప్టెన్‌గా.. ఇటు ఆటగాడిగా అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. మూడు వేర్వేరు ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఫైనల్స్‌కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ అయ్యర్ సత్తా చాటుతున్నాడు. అతని సారథ్యంలో పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 6 మ్యాచ్‌ల్లో ఓటమెరుగని జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ ప్రదర్శన నేపథ్యంలోనే అయ్యర్‌కు టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రస్తుత టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గతేడాదిగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతో అయ్యర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.వచ్చే ఏడాది టీమిండియాకు బిజీ షెడ్యూల్ ఉంది. వన్డే ప్రపంచకప్ 2027తో పాటు ఆసియా గేమ్స్, భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్‌లు ఏకకాలంలో జరగనున్నాయి. దాంతో రెండు వేర్వేరు టీ20 టీమ్స్‌ను సిద్ధం చేయాలనే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ క్రమంలోనే చాలా మంది ఆటగాళ్లకు భారత జట్టు తరఫున అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ వయస్సు పెరుగుతుండటంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం మరొక కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవడానికి కూడా ఇదే మంచి అవకాశమని బీసీసీఐ భావిస్తోంది. ఆసియా గేమ్స్, భారత్ వర్సెస్ వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనున్నాయి. అందుకే రెండు వేర్వేరు టీ20 జట్లు ఆడేలా మేం ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం ఇప్పటి నుంచే 30-35 మంది క్రికెటర్ల బృందాన్ని అందుబాటులో ఉంచుకోవడం ముఖ్యం. అప్‌కమింగ్ ఐర్లాండ్ టూర్‌తో పాటు యూకే పర్యటనలకు సాధారణంగా వెళ్లే దానికంటే ఎక్కువ మంది ఆటగాళ్లను ఎంపిక చేస్తాం. ఇదే విధానం ఆసియా క్రీడలకు కూడా కొనసాగుతుంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు ప్రియాంశ్ ఆర్య, అనుకుల్ రాయ్, శశాంక్ సింగ్, అంగ్‌క్రిష్ రఘు వంశీలకు టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారు.

# అర్ష్‌దీప్ సింగ్‌ను హగ్ చేసుకున్న ప్రీతి జింటా





ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ కింగ్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో దూసుకుపోతోంది. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. ఈ విజయం తర్వాత మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఆ జట్టు సహ యజమాని ప్రీతి జింటా మధ్య జరిగిన ఓ ఆత్మీయ సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిసిన వెంటనే మైదానంలో వచ్చిన ప్రీతి జింటా.. తన జట్టు ఆటగాళ్లను అభినందిస్తూ ఉత్సాహపరిచారు. ఈక్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌ను చూసిన ప్రీతి.. తన సంతోషాన్ని ఆపుకోలేక అతడిని ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ఈ తరుణంలో అర్ష్ దీప్ సింగ్ ఎగిరి గంతేయడంతో అక్కడ ఉన్న జట్టు సభ్యులతో పాటు ప్రీతి జింటా కూడా ఆశ్చర్యపోయింది. అర్ష్‌దీప్ కూడా తన యజమాని అభినందనలకు ఎంతో ఉత్సాహంగా స్పందించినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న ఈ అనుబంధం, గౌరవం చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఈ వీడియోలో పంజాబ్ కింగ్స్ జట్టు సభ్యులందరూ కలిసి విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడం కనిపిస్తోంది. అర్ష్‌దీప్ సింగ్ తనదైన శైలిలో చిందులు వేస్తూ, చేతులెత్తి గెలుపు కేకలు వేస్తూ కెమెరాకు చిక్కాడు. పంజాబ్ జట్టు యాజమాన్యం, ఆటగాళ్ల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణమే వారి విజయాల రహస్యమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్న పంజాబ్ కింగ్స్.. ఇదే ఊపుతో ముందుకు సాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రీతి జింటా తన జట్టుకు అందించే నైతిక మద్దతు, ఆటగాళ్లలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని ఈ వైరల్ వీడియో ద్వారా మరోసారి స్పష్టమైంది.

# సునీల్ నరైన్‌ను ఉతికేశాడు



ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అరాచకం సృష్టిస్తున్నాడు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఈ యువ సంచలనం సృష్టించిన రికార్డు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. కేవలం 28 బంతుల్లో 46 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కూడా సాధ్యం కాని రీతిలో సునీల్ నరైన్‌ను ఉతికేశాడు.సాధారణంగా ఐపీఎల్‌లో సునీల్ నరైన్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే ప్రపంచ స్థాయి బ్యాటర్లు కూడా వణికిపోతుంటారు. విరాట్ కోహ్లీ 17 ఇన్నింగ్స్‌ల్లో, రోహిత్ శర్మ 22 ఇన్నింగ్స్‌ల్లో సునీల్ నరైన్ బౌలింగ్‌లో కేవలం రెండేసి సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. కానీ 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన కెరీర్లో సునీల్ నరైన్‌ను ఎదుర్కొన్న మొదటి ఇన్నింగ్స్‌లోనే.. అది కూడా ఎదుర్కొన్న రెండో బంతికే భారీ సిక్సర్ బాదాడు. దిగ్గజాలకు ఏళ్ల సమయం పట్టిన పనిని.. ఈ 15 ఏళ్ల కుర్రాడు సెకన్ల వ్యవధిలో పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ సూర్యవంశీ తన ముందు ఎంతటి బౌలర్ ఉన్నా సరే.. ఎదుర్కొన్న మొదటి బంతికే బౌండరీ బాదడం అతడి స్టైల్. ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, మహ్మద్ సిరాజ్ వంటి అంతర్జాతీయ స్టార్లు వేసిన తొలి బంతినే ఫోర్ లేదా సిక్సర్‌గా మలచి తన భయం లేని తత్వాన్ని చాటుకున్నాడు.

# రియాన్ పరాగ్ బుర్ర లేని ఆలోచనలు

### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్




రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. రాజస్థాన్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతున్న తరుణంలో ఆ జట్టు కెప్టెన్ నిర్ణయాలపై అశ్విన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. గత రెండు మ్యాచ్‌ల్లో రాజస్థాన్ ఓటమికి రియాన్ పరాగ్ అనుసరించిన వ్యూహాలే కారణమని అశ్విన్ విశ్లేషించాడు. ముఖ్యంగా జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను రియాన్ పరాగ్ వినియోగించుకుంటున్న తీరును ఆయన తప్పుబట్టాడు. జడేజా వంటి ప్రపంచ స్థాయి బౌలర్‌పై కెప్టెన్‌కు నమ్మకం లేకపోవడం రాజస్థాన్ పాలిట శాపంగా మారిందని అశ్విన్ పేర్కొన్నాడు. కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. కేవలం 3 ఓవర్లలో 8 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశాడు. రవీంద్ర జడేజా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ.. అతనికి తన కోటాలోని నాలుగో ఓవర్ వేసే అవకాశం ఇవ్వకపోవడం అశ్విన్‌ను ఆశ్చర్యపరిచింది. క్రీజులో ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారనే కారణంతో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అయిన రవీంద్ర జడేజాను పక్కన పెట్టడం రియాన్ పరాగ్ చేసిన అతిపెద్ద తప్పు అని అశ్విన్ విమర్శించాడు. "డేటా, గణాంకాలను చూడటం మంచిదే కానీ, మ్యాచ్ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోవాలి. జడేజా ఇప్పటికే అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు, కేవలం బ్యాటర్లు ఎడమచేతి వాటం వారనే ఒకే ఒక్క కారణంతో అతనికి బౌలింగ్ ఇవ్వకపోవడం పరాగ్ అపరిపక్వతను సూచిస్తుంది. జడేజా కంటే తానూ లేదా రవి బిష్ణోయ్ మెరుగ్గా బౌలింగ్ చేయగలనని పరాగ్ అనుకోవడం హాస్యాస్పదం" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఎద్దేవా చేశాడు. ఇలాంటి నిర్ణయాలు బౌలింగ్ యూనిట్ మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశాడు.అనుభవం లేని బ్రిజేష్ శర్మకు 18వ, 20వ ఓవర్లు ఇవ్వడాన్ని కూడా అశ్విన్ తప్పుబట్టాడు. క్లిష్ట పరిస్థితుల్లో అంతర్జాతీయ అనుభవం ఉన్న జడేజాకు అవకాశం ఇచ్చి ఉంటే మ్యాచ్ ఫలితం రాజస్థాన్‌కు అనుకూలంగా ఉండేదని అభిప్రాయపడ్డాడు. "బ్యాటర్ల విషయంలో ఇలాంటి వివక్ష చూపిస్తారా ఫామ్‌లో లేకపోయినా కీలక బ్యాటర్లను బ్యాటింగ్‌కు పంపకుండా ఉంటారా మరి బౌలర్ల విషయంలోనే ఎందుకు ఈ నిబంధనలు" అని అశ్విన్ ఘాటుగా ప్రశ్నించాడు. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ఆటగాళ్ల ప్రతిభ, అనుభవంపై నమ్మకం ఉంచాలని అశ్విన్ హితవు పలికాడు.

# రహానే ఖాతాలో చెత్త రికార్డు..



అజింక్య రహానే సారథ్యంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2026లో ఎట్టకేలకు తమ మొదటి విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ కెప్టెన్ రహానే, టిమ్ సీఫెర్ట్ రూపంలో ఇద్దరు ఓపెనర్లు ఖాతా కూడా తెరవలేకపోయారు. 85 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కోల్‌కతా కష్టాల్లో పడింది. అయితే రింకూ సింగ్ హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కోల్‌కతాను ఓడిపోయే మ్యాచ్‌లో గెలిపించి తొలి విజయాన్ని అందించింది. కానీ ఈ మ్యాచ్‌లో రహానే పేరిట ఒక దారుణమైన రికార్డు నమోదైంది. ఓవైపు జట్టు వరుస ఓటములు, మరోవైపు బ్యాటర్‌గా సైతం రహానే విఫలం కావడం విమర్శలకు దారితీస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్యా రహానే ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఓపెనర్‌గా నిలిచాడు. రహానే ఇప్పటి వరకు మొత్తం 12 సార్లు డక్ అవుట్ అయ్యారు. దీనికి ముందు మ్యాచ్‌లో ఆయన 11 సార్లు ఓపెనర్‌గా సున్నాకే అవుట్ అయి, పార్థివ్ పటేల్ రికార్డును సమం చేశారు. రాజస్తాన్‌తో మ్యాచ్‌లో డకౌట్‌తో అత్యధిక డకౌట్లు అయిన ఓపెనర్‌గా చెత్త రికార్డును రహానే మూటకట్టుకున్నాడు. అజింక్యా రహానే ఈ ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో 67 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినా ఆ మ్యాచ్‌లో కోల్‌కతా ఓడిపోయింది. ఆ తర్వాత ఆడిన 6 ఇన్నింగ్స్‌లలో 4 సార్లు రహానే రెండంకెల స్కోరును కూడా అందుకోలేకపోయాడు. రాజస్థాన్ కంటే ముందు గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రహానే ఖాతా తెవరకుండానే సున్నాకే అవుట్ అయ్యాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు జరిగిన 7 మ్యాచ్‌ల్లో రహానే 152 పరుగులు చేశారు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కేవలం 155 పరుగులు మాత్రమే చేసింది. . వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, కార్తీక్ త్యాగి 4 ఓవర్లలో 22 పరుగులిచ్చి 3 వికెట్లతో రాణించాడు. సునీల్ నరైన్ 2 వికెట్లు పడగొట్టాడు. టార్గెట్ ఛేదించే క్రమంలో కేకేఆర్ ఆరంభం చాలా దారుణంగా సాగింది. మొదటి ఓవర్‌లో టిమ్ సీఫెర్ట్ (0), రెండో ఓవర్‌లో అజింక్యా రహానే (0) డకౌట్ అయ్యారు. ఆ తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అంగ్‌క్రిష్ రఘువంశీ (10) కూడా తక్కువ స్కోరుకే వికెట్ సమర్పించుకున్నాడు. కామెరూన్ గ్రీన్ (27), రోవ్‌మన్ పావెల్ (23) ఆదుకునే ప్రయత్నం చేశారు. రమణ్‌దీప్ సింగ్ (10) కూడా త్వరగానే అవుటయ్యాడు. 13.3 ఓవర్లలో జట్టు 6వ వికెట్ కోల్పోయినప్పుడు స్కోరు 85 పరుగులు మాత్రమే. దాంతో కోల్‌కతా జట్టుకు రమో ఓటమి తప్పదని అంతా అనుకున్నారు. అప్పుడు రింకూ సింగ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్ది ఓడిపోయే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను గెలిపించి కేకేఆర్ కు తొలి విజయాన్ని అందించాడు. రింకూ 34 బంతుల్లో 2 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 53 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అనుకూల్ రాయ్ అతడికి సహకరిస్తూ 16 బంతుల్లో 29 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో ఉత్కంఠపోరులో కేకేఆర్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చాం



### ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

ఎలాగైనా విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చామని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. డానిష్ మలేవార్, క్రిష్ భగత్ అరంగేట్రం చేస్తున్నారని తెలిపాడు. ఈ ఇద్దరి కోసం ర్యాన్ రికెల్టన్, ట్రెంట్ బౌల్ట్‌లపై వేటు వేసామని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. తుది జట్టులో రెండు మార్పులు చేశామని టాస్ సందర్భంగా వెల్లడించిన హార్దిక్ పాండ్యా.. తమ జట్టు పుంజుకోవడానికి ఈ మ్యాచ్ చివరి అవకాశామని చెప్పాడు. 'టాస్ గెలిస్తే మేం కూడా బౌలింగ్ ఎంచుకోవాలని అనుకున్నాం. ఒక జట్టుగా పుంజుకోవడానికి ఇది మాకు చివరి మ్యాచ్. ముంబై ఇండియన్స్ సత్తా చూపించాలని, అందుకోసం ఎలా ఆడాలనే విషయాల గురించి మేం చర్చించుకున్నాం. అందరూ ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఉన్నారు. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మేం పుంజుకున్నాం. ఈ సారి కూడా గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఉన్నాం. ఒకరికొకరు అండగా ఉంటూ ముందుకు సాగాలనుకుంటున్నాం. కష్టకాలం ఉండవచ్చు, కానీ ఒకరికొకరు తోడుగా ఉంటూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం జట్టుగా మెరుగపడాలి. మా ఓటములకు ఒకే ఒక కారణాన్ని నేను చెప్పలేను. మేం కలిసి గెలుస్తాం. కలిసి ఓడిపోతాం. కాబట్టి ఒక సమూహంగా మేం మెరుగుపడాలి. ఇదొక కొత్త రోజు.. సూర్యుడు మళ్ళీ ఉదయించాడు. మేము సానుకూల దృక్పథంతో ఉన్నాం. మా జట్టులో ఈరోజు ఇద్దరు ఆటగాళ్లు అరంగేట్రం చేస్తున్నారు. డానిష్ మలేవార్‌తో పాటు క్రిష్ భగత్ బరిలోకి దిగుతున్నారు. క్రిష్ భగత్ మాకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అతని ప్రదర్శన మమ్మల్ని ఆకట్టుకుంది. మూడు రోజుల క్రితమే అతను ప్రధాన జట్టులోకి వచ్చాడు. జీవితం అంటే ఇదే. ఈ రోజు అతను తుది జట్టులో ఆడుతున్నాడు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతామని చెప్పాడు.

ప్రజావాణి
తెలుగు డైలీ



# ఆపద్బాంధవుడు చిరంజీవి..

## రెండు కుటుంబాలకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం



మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ తను హీరోనే అని నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్న ఇద్దరు సినీ కార్మికుల కుటుంబాలకు వారం వ్యవధిలోనే అండగా నిలిచారు. వారి వైద్య అవసరాల కోసం సుమారు రూ. 20 లక్షల భారీ ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని ఈ ఘటనలు మరోసారి స్పష్టం చేశాయి.

వివరాల్లోకి వెళితే... సినీ పరిశ్రమలో మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న శివనాథ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్సకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి తెలిసి చిరంజీవి వెంటనే స్పందించారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10.5 లక్షల మొత్తాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శివనాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తన వద్ద గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరసయ్య భార్యకు అత్యవసరంగా బైపాస్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈ విషయం తెలియగానే చిరంజీవి తక్షణమే స్పందించి రూ. 9.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కేవలం డబ్బు ఇవ్వడమే కాకుండా, సర్జరీకి సంబంధించిన ఏర్పాట్లను కూడా స్వయంగా పర్యవేక్షించి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు.

చిరంజీవి ఇలాంటి సేవలు చేయడం కొత్తేమీ కాదు. దశాబ్దాలుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మందికి సాయపడ్డారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి వేలాది ప్రాణాలను కాపాడిన సంగతి తెలిసిందే. తన తోటి కళాకారులు, కార్మికులు కష్టాల్లో ఉంటే ఆయన చూపిస్తున్న చొరవ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభూషణ్ పురస్కారానికి తన సేవా కార్యక్రమాలతో చిరంజీవి మరింత వన్నె తెస్తున్నారని అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన వశిష్ఠ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు దర్శకుడు బాబీతో మరో ప్రాజెక్ట్‌లో కూడా పనిచేయనున్నారు.



# రేసింగ్ ట్రాక్‌పై హీరో అజిత్ సత్తా..

## బెల్జియంలో రెండో స్థానంలో టీం!

ప్రముఖ సినీ నటుడు అజిత్ కుమార్ సహ యజమానిగా ఉన్న రేసింగ్ టీం అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. బెల్జియంలోని ప్రఖ్యాత స్పే ఫ్రాంకోర్‌చాంప్స్ సర్క్యూట్‌లో జరిగిన మిచెలిన్ 12ఎ రేసులో 'అజిత్ కుమార్ రేసింగ్ బై రెడ్ యాంట్' టీం రెండో స్థానంలో నిలిచి పోడియంను కైవసం చేసుకుంది. ఈ విజయంతో భారత మోటార్‌స్పోర్ట్స్ అభిమానులు గర్వంతో ఉప్పొంగిపోతున్నారు. 2025 మిచెలిన్ 24ఎ సిరీస్ యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ పోటీ జరిగింది. ఏప్రిల్ 19, 20 తేదీల్లో రెండు భాగాలుగా నిర్వహించిన ఈ 12 గంటల ఎండ్యూరెన్స్ రేసులో అజిత్ టీం 992-ూవీ క్లాస్‌లో బరిలోకి దిగింది. అజిత్ కుమార్‌తో పాటు ఫ్రాన్స్‌కు చెందిన ఫాబియన్ డ్యూఫియక్స్, బెల్జియంకు చెందిన మాథ్యూ విన్సెంట్ ఆర్ డెట్రీ డ్రైవర్లుగా వ్యవహరించారు. వీరు నడిపిన చ901 పోర్షే 911 ుు3 కప్ (992) కారు రేసులో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది.

ఈ 2025 సీజన్‌లో అజిత్ రేసింగ్ టీం పోడియం ఫినిష్ సాధించడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇంతకుముందు దుబాయ్‌లో జరిగిన 24ఎ రేసులో, ఇటలీలోని ముగెల్లోలో జరిగిన 12ఎ రేసులోనూ మూడో స్థానంలో నిలిచింది. ఇప్పుడు బెల్జియంలో రెండో స్థానాన్ని సాధించి తమ నిలకడైన ప్రదర్శనను కొనసాగించింది. ఈ విజయంపై అజిత్ మేనేజర్ సురేష్ చంద్ర స్పందిస్తూ, "భారత మోటార్‌స్పోర్ట్స్‌కు ఇది గర్వకారణమైన క్షణం. ప్రతిష్టాత్మక స్పే సర్క్యూట్‌లో అజిత్, అతని బృందం అద్భుతమైనూ2 పోడియం ఫినిష్ సాధించారు. ప్రపంచ వేదికపై అభిరుచి, పట్టుదలకు ఇది నిదర్శనం" అని సోషల్

# వాట్ ఏ జర్నీ...

## పూరీ జగన్నాథ్ కెరీర్ పై విజయ్ సేతుపతి ట్వీట్

టాలీవుడ్ డైనమిక్, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ భారత చలనచిత్ర పరిశ్రమలో 26 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన దర్శకత్వంలో 'స్లమ్‌డాగ్ – 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పూరీ జగన్నాథ్‌పై ప్రశంసలు కురిపిస్తూ విజయ్ సేతుపతి ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. "ఈ 26 ఏళ్ల ప్రయాణం ఒక మైలురాయి మాత్రమే కాదు.. ధైర్యం, నమ్మకం, నిర్భయ స్వరంతో నిర్మించిన ఒక గొప్ప లెగసీ. ఆయన స్ఫూర్తినిస్తూ, ఉత్తేజపరుస్తూ ఇండస్ట్రీని శాసిస్తున్నారు. పూరీ గారూ, మీతో కలిసి 'స్లమ్‌డాగ్' చిత్రానికి పనిచేయడం గొప్ప అనుభవం. నటులుగా మమ్మల్ని నమ్మి, మా కంఫర్ట్ జోన్‌ల నుంచి బయటకు నెట్టే దర్శకులు కావాలి. మీరు ఆ పనిని చాలా సులువుగా చేస్తారు. ఈ సినిమా మనందరికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని నమ్ముతున్నాను," అని పేర్కొన్నారు. పూరీ మరిన్ని విజయాలు సాధించి, ప్రభావవంతమైన కథలతో ప్రేక్షకులను అలరించాలని విజయ్ సేతుపతి ఆకాంక్షించారు. పూరీ కనెక్ట్స్ పతాకంపై ఛార్మి కౌర్‌తో కలిసి పూరీ జగన్నాథ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి, టబు, సంయుక్త, బ్రహ్మాజీ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. 'స్లమ్‌డాగ్' చిత్ర బృందం కూడా పూరీకి శుభాకాంక్షలు తెలియజేసింది.





# నో కామెడీ.. ఓన్లీ సీరియస్.. రూట్ మార్చిన తరుణ్ భాస్కర్!

టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ ఇప్పుడు అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు సరదాగా సాగే యూత్ ఫుల్ కామెడీ సినిమాలతో అలరించిన ఆయన, ఇకపై తన రూట్ మార్చబోతున్నారు. సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుల స్ఫూర్తితో పక్కా సీరియస్ డ్రామాలు తీయాలని ఫిక్స్ అయ్యారు. ఈ మార్పు వెనుక ఉన్న అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కామెడీకి గుడ్ బై.. సీరియస్ డ్రామానే నా టార్గెట్:'పెళ్ళి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది' వంటి సినిమాలతో యూత్ లో క్రేజ్ సంపాదించిన తరుణ్ భాస్కర్, ఇకపై తన కెరీర్‌లో కొత్త చాప్టర్ మొదలుపెట్టబోతున్నారు. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాల్లో కామెడీ పాళ్లు ఎక్కువ. కానీ, ఇకపై ఆ కామెడీని పక్కన పెట్టి 'సందీప్ రెడ్డి వంగా', 'ఆదిత్య ధర్' వంటి దర్శకుల శైలిలో పవర్‌ఫుల్ అండ్ సీరియస్ డ్రామాలను తెరకెక్కించాలనుకుంటున్నారు. కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రేక్షకుల గుండెల్లో బలంగా నాటుకుపోయే కథల వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. అర్జున్ రెడ్డి లాంటి రా అండ్ రస్టిక్ సినిమాలు తనపై గట్టి ప్రభావం చూపాయని తరుణ్ స్వయంగా వెల్లడించారు. ూశ్రీంశీ =ఘుఎ – రాజమౌళిని చూసి ఆశ్చర్యపోతున్న టీం కమిట్ అయిన సినిమాలు పూర్తి కాగానే కొత్త అవతారం: ప్రస్తుతం తరుణ్ భాస్కర్ చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఇవి పూర్తి కావడానికి దాదాపు రెండేళ్ల సమయం పడుతుందని ఆయన అంచనా వేస్తున్నారు. అయితే, ఒకసారి ఈ బాధ్యతలు తీరగానే, తన పంథాను పూర్తిగా మార్చేస్తానని స్పష్టం చేశారు. ఈ గ్యాప్‌లో ఆయన నటుడిగా కూడా బిజీగా ఉన్నారు. మే 1న విడుదల కాబోతున్న 'గాయపడ్డ సింహం' చిత్రంలో ఆయన హీరోగా నటించారు. ఇక ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇప్పటివరకు చూసిన తరుణ్ భాస్కర్ వేరు, ఇకపై చూడబోయే వెర్షన్ వేరనే సంకేతాన్ని ఆయన క్లియర్ గా ఇచ్చేశారు.



# ఇద్దరి భామల నయా స్ట్రాటజీ!

హీరోయిన్ల పాత్రల్లో ఎన్నో రకాల మార్పులు చోటుచసుకుంటున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ అంటే కేవలం పెద్ద సినిమాల్లో గ్లామర్ కోసమో? పాటల కోసమో? అనే భావన ఉండేది. కానీ దీపికా పదుకోణే, రష్మికా మందన్నా వంటి అగ్ర కథానాయికలు ఆ మూస పద్ధతిని తాజాగా చెరిపేస్తున్నట్లే కనిపిస్తుంది. కెరీర్ ప్లానింగ్‌లో భారీ కమర్షియల్ చిత్రా లతో పాటు కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను , నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీపికా పదుకోణే కెరీర్‌ను గమనిస్తే కమర్శియల్ పాత్రలకు పూర్తిగా దూరం కాకుండా తెలివైన ఆట ఆడుతోంది. ఓవైపు ఆ తరహా పాత్రలకు కమిట్ అవుతూనే? మరోవైపు -గెహ్రాయియాన్-, -పద్మావత్- వంటి ప్రయోగాత్మక చిత్రాల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసనే కాకుండా? కథను మలుపు తిప్పే బలమైన పాత్రల కోసం దీపిక ఫోకస్ చేసి పని చేస్తోంది. ఇది అమ్మడి మార్కెట్ విలువను పెంచడమే కాదు. నటిగా ఆమెలోని విలక్షణతను ప్రపంచానికి చాటి చెబుతోంది. టాలీవుడ్ సంచలనం రష్మిక మందన్నా? కూడా ఇదే బాటలో నడుస్తోంది.

-పుష్ప- వంటి కమర్షియల్ సక్సెస్‌ల తర్వాత ఆమె కేవలం భారీ చిత్రాలకే పరిమితం కాకుండా? -మైసా- వంటి యాక్షన్ ఓరియెంటెడ్ రోల్స్ , చిన్న సినిమాల్లోనూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలకు కమిట్ అవుతోంది.

గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే ఎక్కువ మార్కులు పడతాయని గ్రహించిన రష్మిక విభిన్నమైన జోనర్లను ప్రయత్నిస్తోంది. అలా అమ్మడు తన ఇమేజ్‌ను మార్చుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్మికకు అన్ని భాషల ప్రేక్షకులలో ఆదరణ పెరుగుతోంది. ఈ నయా స్ట్రాటజీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం లాంగ్ కెరీర్. గ్లామర్ అనేది ఒక వయసు వరకే పరిమితం. కానీ నటన అనేది దశాబ్దాల పాటు గుర్తింపును ఇస్తుందని నేటి తరం హీరోయిన్లు నమ్ముతున్నారు. చిన్న సినిమాల్లో నటించడం వల్ల నటిగా వారి ప్రతిభకు పదును పెట్టడమే కాదు. కొత్త దర్శకులకు అండగా నిలిచినట్లు అవుతుంది. దీంతో పరిశ్రమలో వారి గౌరవం పెరుగుతుంది. అలాగే ఓటీటీ విప్లవం కూడా హీరోయిన్ల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చిందన్నది కాదనలేని నిజం. పెద్ద సినిమాల్లో అతిథి పాత్రల కంటే? చిన్న సినిమాల్లో , వెబ్ సిరీస్‌లలో లీడ్ రోల్స్ వచ్చే గుర్తింపుతో మంచి అవకాశాలు ఒడిసి పట్టుకుంటున్నారు. బాక్సాఫీస్ లెక్కల కంటే ప్రేక్షకులు కంటెంట్‌కే పట్టం కడుతున్నారు. అందుకే స్టార్ హోదా ఉన్నా? రిస్క్ తీసుకొని విభిన్నమైన కథలను ఎంచుకోవడం హీరోయిన్ల ధైర్యానికి – దూరదృష్టికి నిదర్శనం. దీపికా పదుకొణే, రష్మికా మందన్నా? వంటి భామలు సృష్టిస్తోన్న ఈ ట్రెండ్ రాబోయే తరం హీరోయిన్లకు దిక్సూ చిలా మారుతోంది. గ్లామర్ అనేది అలంకారం మాత్రమేనని అసలైన బలం నటనలోనే ఉందని ఈ భామలు నిరూపిస్తున్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com